ఈనాడు శ్రీకాకుళం

ఆదివారం 20 ఆగస్టు 2017 | 16 పేజీలు



నాగావళి... ప్రవాహ రవళి

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నాగావళి నదికి మళ్లీ జలకళ వచ్చింది. పలు గెడ్డల నుంచి జలం వచ్చి కలుస్తుండటంతో కళకళలాడుతోంది. శనివారం నారాయణపురం ఆనకట్ట వద్ద షట్టర్ల పైనుంచి దిగువకు దూసుకువెళ్తున్న జల శోభను చిత్రంలో చూడొచ్చు.

-న్యూస్‌టుడే, సంతకవిటి

ఇందులోనూ మాయే!

అంతా అంకెల గారడీనే | కౌలు రైతుల ఎంపికతోనే సరి | రుణ మంజూరులో మాత్రం జాప్యం


24 మండలాల్లో ఒక్క రైతుకూ అందని రుణం | పట్టించుకోని అధికారులు | పేద అన్నదాతలకు తప్పని అగచాట్లు!!

కౌలు రైతుల ఎంపిక లక్ష్యం: **19,616** మంది

ఎంపిక చేసింది: **16,573** మంది

రైతులకు అరచేతిలోనే అంతా చూపించారు!
పొలాల్లోకెళ్లమన్నారు
నిర్భయంగా సాగు చేసుకోమన్నారు
నిజమేనని నమ్మి...
ప్రారంభించిన తరువాత...
ఆరా తీసినా ఎవరూ
నోరు మెదపరు
పైసా కూడా రుణమివ్వరు
ఇప్పటికే సాగు ప్రక్రియ
జోరందుకున్నా
ఇంకా బ్యాంకు రుణాలు అందని
కౌలు రైతులెందరో!





రుణాలు మంజూరయింది: **478** మందికి

ఇచ్చిన రుణం: రూ. **93.21** లక్షలు

న్యూస్‌టుడే-కలెక్టరేట్ (శ్రీకాకుళం)

'రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు కౌలు రైతులకు రుణాలు ఇచ్చి తీరాలి. జిల్లాలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 5-6 సమావేశాలు నిర్వహించా. అప్పటికీ.. ఇప్పటికీ బ్యాంకర్ల వైఖరిలో ఎలాంటి మార్పురాలేదు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో పరిశీలిస్తే శ్రీకాకుళంలో మాత్రమే రికవరీ శాతం బాగుందని సమాచారం. అయినప్పటికీ బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయకపోవడం బాధాకరం. జిల్లాలోని కౌలు రైతులకు పూర్తి స్థాయిలో కాకపోయినా కనీసం 5000 మందికైనా రుణాలివ్వాలి'... అని ఇటీవల ఓ సమావేశంలో కలెక్టర్ ధనంజయరెడ్డి స్పష్టంగా పేర్కొన్నారు. అయినా (మిగతా 15వ పేజీలో)

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్ (వివరాలు 7వ పేజీలో)



అర్హులైన చివరి వ్యక్తికీ పరిహారమిస్తాం

అనర్హులకు ఇచ్చే ప్రసక్తే లేదు

2013 భూసేకరణ చట్టాన్ని వర్తింపజేయలేం

మైనర్లకు ప్యాకేజీ ఇవ్వడం సాధ్యపడదు

నిర్వాసిత కాలనీల్లో వేగంగా మౌలిక వసతుల కల్పన

'వంశధార' ప్రాజెక్టుపై కలెక్టర్ కె.ధనంజయరెడ్డి స్పష్టీకరణ

'వంశధార' ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగించేందుకు అధికారులు కృతనిశ్చయంతో ఉన్నారు. ఇటీవల నిర్వాసితుల ఆందోళన నేపథ్యంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు. ఈ తరుణంలో కలెక్టర్ ధనంజయరెడ్డి శ్రీకాకుళంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అర్హులైన అందరికీ పరిహారమిస్తామని స్పష్టం చేశారు. పనులు అడ్డుకోవద్దన్నారు. మరో వైపు జలాశయ నిర్మాణ ప్రాంతంలో సేకరించిన భూముల్లో సాగు చేసిన వరిపొలాల్లో ట్రాక్టర్లతో దున్నేస్తున్నారు. పనులకు అనుకూలంగా మార్చుతున్నారు **(అదే పై చిత్రం).** గత మూడు రోజులతో పోల్చితే మరిన్ని ట్రాక్టర్లు, యంత్రాలను రంగంలోకి దించారు.

వివరాలు 13లో - న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)



అప్పటికి నా వయస్సు ఇరవయ్యే

ఇంజినీరింగ్ పూర్తి చేసి
కసిగా చదివా... సాధించా
నాకెన్ని ఉద్యోగాలు వచ్చినా
నాన్నకు సంతృప్తి లేదు
నేను ఐఏఎస్ కావాలన్నది
ఆయన కల
నా సాహసానికి
'ప్రెసిడెంట్ పోలీస్ మెడల్'
వచ్చినా...అందుకోలేకపోయా

వివరాలు 16లో

716 కార్నియా పొరల సేకరణ, అమరిక : జిల్లా రెడ్‌క్రాస్ ద్వారా కల్యాణ్ మగటపల్లి నేత్ర సేకరణ కేంద్రం ఇప్పటివరకు జిల్లాలోని 358 మృతుల నుంచి 716 కార్నియా పొరలను సేకరించారు. వీటిని 716 మందికి అమర్చడం ద్వారా వారికి చూపునివ్వగలిగారు. అదే విధంగా మరణానంతరం నేత్రదానం చేయడానికి జిల్లా నుంచి ఎనిమిది వేల మంది నేత్రదాన అంగీకార పత్రాలపై స్వచ్ఛందంగా సంతకం చేసి శ్రీకాకుళం నగరంలోని కల్యాణ్ మగటపల్లి నేత్రసేకరణ కేంద్రానికి అందజేశారని. నేత్రదాన ప్రేరపకుడు ఎం.ఆర్.కె.దాస్ తెలిపారు

కార్నియల్ అంధత్వం అంటే? : కంటిలోని నల్లని భాగాన్ని కప్పి ఉంచే అతి పల్చటి పొరను కార్నియా అంటారు. ప్రమాదాలు, ఇతర కారణాలతో కార్నియా పొర దెబ్బ తింటే అంధత్వం కలుగుతుంది. దీన్నే కార్నియల్ అంధత్వం అంటారు. ఇటువంటి వారు దేశంలో 30 లక్షల మందికిపైగా ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. వీరికి చూపునివ్వాలంటే మృతుని నేత్రాల నుంచి సేకరించిన కార్నియా పొరను అమర్చడంతోనే సాధ్యమవుతుంది.

నేత్రదాన ప్రక్రియ : మనిషి మరణానంతరం మాత్రమే నేత్రదానం స్వీకరించబడుతుంది. నేత్ర సేకరణలో భాగంగా మృతుని కళ్ల నుంచి కార్నియా పొరలు మాత్రమే సేకరిస్తారు. అనంతరం వాటి స్థానంలో కృత్రిమ పొరలు అమర్చుతారు. ఏ వయసు వారినుంచైనా కార్నియా పొరలను సేకరించవచ్చు. కళ్లద్దాలు వాడేవారితో పాటు మధుమేహం, అధిక రక్తపోటుతో బాధపడుతూ మృతిచెందిన వారి నుంచి కూడా కార్నియా పొరలను సేకరించవచ్చు.

ఇలా సేకరిస్తారు. : నేత్రదానం చేయడానికి ఇష్టపడే కుటుంబసభ్యులు మృతి చెందిన వెంటనే జిల్లా కేంద్రంలోని కల్యాణ్ మగటపల్లి నేత్ర సేకరణ కేంద్రానికి సమాచారమివ్వాలి. మృతి చెందిన 6 నుంచి 8 గంటల్లో నేత్రసేకరణ నిపుణులు చేరుకుని మృతుని రెండు కళ్ల నుంచి కార్నియా పొరలు సేకరించి ఎం.కె.మీడియా అనే ద్రావణంలో జాగ్రత్తగా భద్రపరుస్తారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు : నేత్ర సేకరణ కేంద్రానికి సమాచారం అందించిన కుటుంబ సభ్యులు మృతుని తల కింద రెండు తలగడలు ఉంచి ఎత్తుగా ఉండేలా చేయాలి. మృత దేహం ఉన్నచోట పంకాలు తిరగకుండా చూడాలి. రెండు నేత్రాలు మూసి ఉంచి రుమాలు వేసి దానిపై ఐస్‌ముక్కలు ఉంచాలి. ఇలా చేయడంతో కార్నియా పొరలు పాడవ్వకుండా ఉంటాయి.



సర్వేంద్రియానాం నయనం ప్రధానం. కంటికి ఏ మాత్రం దెబ్బ తగిలినా, కంటికి ఏమాత్రం అసౌకర్యం కలిగినా భరించలేం. కంటి చూపునిచ్చే అత్యంత కీలకమైన కార్నియా పొరను తయారు చేయలేం. కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్న వారికి మృతుని కళ్ల నుంచి సేకరించిన తెల్లని ఉల్లిపొర లాంటి కార్నియాను అమర్చడం ద్వారా మాత్రమే వారికి చూపునివ్వగలం. వారిని అంధకార జీవితం నుంచి విముక్తి చేయగలం. వారి జీవితాల్లో వెలుగులు నింపగలం.

–న్యూస్‌టుడే, గుజరాతీపేట(శ్రీకాకుళం)

వారి నేత్రం... వీరి జీవితం

జిల్లా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నేత్రదాన కార్యక్రమం

358 మంది నుంచి 716 కార్నియా పొరల సేకరణ, అమరిక

జిల్లా ప్రజల్లో అవయవ దానంపై పెరుగుతున్న చైతన్యం

దేశంలో ఎంతోమంది కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్నారు. వీరికి అవసరమయ్యే కార్నియా పొరలు మృతుల నేత్రాల నుంచి సేకరించాలే తప్ప కర్మాగారాల్లో తయారు చేసి అమర్చలేమన్నది వాస్తవం. ఈ క్రమంలో ప్రతిఒక్కరూ మరణానంతరం స్వచ్ఛందంగా నేత్రదానం చేయాలి. లేదంటే అంధత్వంతో బాధపడుతున్నవారు జీవితాంతం అంధకారంలో గడపాల్సిందే. దీన్ని గుర్తించిన రెడ్‌క్రాస్ నేత్ర సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి నేత్రదానం చేసేవారి నుంచి కార్నియా పొరలు సేకరించి సమీపంలోని ఐ బ్యాంకులకు పంపుతోంది. వీటిని కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్నవారికి అమర్చడం ద్వారా వారి కళ్లల్లో వెలుగు రేఖలు వికసించడానికి తన వంతు గట్టి ప్రయత్నం చేస్తోంది.



కల్యాణ్ మగటపల్లి నేత్ర సేకరణ కేంద్రం

సంప్రదించాల్సిన ఫోను నెంబర్లు, చిరునామా: నేత్రదానం చేయాలని భావించేవారు 08942-226555, 9440436467, 9299906298, 9440195900కి సంప్రదించాలి. పూర్తి వివరాలు తెలుసుకోవడానికి కల్యాణ్ మగటపల్లి నేత్ర సేకరణ కేంద్రం, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయం, పొట్టి శ్రీరాములు కూడలి, పాతబస్టాండు శ్రీకాకుళంలో సంప్రదించాలి. ఈమెయిల్: సెక్రటరీ.రెడ్‌క్రాస్ఎస్‌కేఎల్‌ఎం.జీమెయిల్.కామ్.



మృతుని కళ్ల నుంచి కార్నియా పొరలను సేకరిస్తున్న దృశ్యం



నేత్రదానం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

నేత్రదానంపై ప్రేరణ కలిగించాలి : నేత్రదానంపై విజ్ఞులైన ప్రజలు మృతుని కుటుంబసభ్యులతో మాట్లాడి నేత్రదానం చేసేలా ప్రేరణ కల్పించాలి. మృతుని నేత్రాలు దానం చేయడం ద్వారా మరో ఇద్దరికి మేలు చేసినవారవుతారు. వారి జీవితాల్లో వెలుగులొస్తాయి.

–పి.జగన్మోహనరావు, జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్

20 నిమిషాల్లో సేకరణ : నేత్రదానం చేసే మృతుని కళ్ల నుంచి 20 నిమిషాల్లో నేత్రసేకరణ కేంద్రం సిబ్బంది రెండు కార్నియా పొరలు సేకరిస్తారు. సేకరించిన పొరలను రెండు వేర్వేరు సీసాల్లో ఉండే ఎం.కె.మీడియా ద్రావణంలో భద్రపరుస్తామని **నేత్ర సేకరణ నిపుణుడు సీహెచ్ జగన్నాథరావు** తెలిపారు.

ఎక్కడికైనా సిద్ధమే : నేత్రదానం చేస్తామని సమాచారం వచ్చిన వెంటనే నేత్రసేకరణ కేంద్రం సిబ్బంది మృతదేహం ఎక్కడ ఉంటే ఆ ప్రాంతానికి ఆలస్యం చేయకుండా చేరుకుంటారు. అతి జాగ్రత్తగా మృతుని కళ్ల నుంచి కార్నియా పొరలు సేకరిస్తారు. నేత్రదానం చేసినందుకు గుర్తింపుగా నేత్రదాత ఇంటికి వారంరోజుల్లో ప్రశంసాపత్రం పంపిస్తామని **రెడ్‌క్రాస్ ప్రధాన కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు** తెలిపారు.

96 గంటల్లో అమర్చాల్సిందే : కార్నియా పొరలను సేకరించిన 2 నుంచి 4 గంటల్లోగా విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి పంపిస్తారు. అక్కడ ఉన్న నేత్రనిధిలో వీటిని భద్రపరిచి 96 గంటల్లోగా కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్న ఇద్దరికి వీటిని అమర్చుతారని **జిల్లా అంధత్వ నివారణ సంస్థ పీవో జి.వి.రమణకుమార్** తెలిపారు.



స్వచ్ఛందంగా నేత్రదానం చేయించాం : నా పేరు **హర్షవర్ధన్.** మాది పొందూరు. మా తాతగారు దాలయ్య మృతిచెందిన వెంటనే నేత్రదానంపై అవగాహన కలిగి ఉన్న మా నాన్నగారు వసంతరావు నేత్రదానం చేయించారు. ఇద్దరు కార్నియల్ అంధులకు చూపు వచ్చేందుకు వినియోగించడం ఎంతో సంతోషంగా ఉంది. మరణానంతరం నేత్రదానం చేస్తే ఎంతో మందికి అంధత్వం నుంచి విముక్తి కలుగుతుంది. ఆ దిశగా అందరికీ అవగాహన కల్పిస్తున్నాం.



ఎంతో సంతృప్తి : నా పేరు **ప్రసాదరావు.** మాది శ్రీకాకుళం. ఇటీవల నా భార్య సాలిహుండం అనసూయ మృతిచెందారు. ఆమె కళ్లను దానం చేయడం ద్వారా మరో ఇద్దరికి చూపు వస్తుందని కుటుంబసభ్యులు సూచించడంతో కల్యాణ్ మగటపల్లి నేత్రసేకరణ కేంద్రానికి సమాచారం అందించాం. రెడ్‌క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు సమక్షంలో కార్నియా పొరలు సేకరించారు. నా భార్య భౌతికంగా లేకపోయినా ఆమె కళ్లు మరో ఇద్దరికి వెలుగునిస్తాయన్న సంతృప్తితో ఉన్నాం.



బాగానే కనిపిస్తోంది : నా పేరు **ఆర్.లక్ష్మణరావు.** మాది జలుమూరు. గతంలో జరిగిన ఓ ప్రమాదంలో కంటిచూపు కోల్పోయాను. కార్నియా పొర దెబ్బతిందని నేత్రవైద్యులు చెప్పడంతో జిల్లా రెడ్‌క్రాస్ ద్వారా పేరు నమోదు చేయించుకున్నాను. విశాఖపట్నంలోని ఓ కంటి ఆసుపత్రిలో మూడేళ్ల కిందట కార్నియా పొర అమర్చడంతో చూడగలుగుతున్నాను. వైద్యుల సూచన మేరకు క్రమంతప్పకుండా మందులు వినియోగిస్తున్నాను.

గురుకుల పాఠశాలకు ఉపాధ్యాయ పోస్టులు మంజూరు

పాత శ్రీకాకుళం, న్యూస్‌టుడే: జిల్లాలోని కోటబొమ్మాళి మండలంలో నూతనంగా ప్రారంభమైన జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలకు 13 ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మంజూరైన పోస్టుల్లో ఒక ప్రిన్సిపల్‌తో సహా ఏడు పీజీటీలు, నాలుగు టీజీటీలు, ఒక పీఈటీ ఉన్నాయి. బోధనేతర సిబ్బందిని మాత్రం అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన నియమించుకోవడానికి అవకాశం ఇస్తూ ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

బియ్యంలో సుంకు పురుగులున్నాయి!

‘ఈనాడు’ కథనానికి స్పందన బియ్యం కందిపప్పు నమూనాల సేకరణ

అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరం కన్నా అధిక నిల్వలు



బియ్యం, కందిపప్పు నమూనాలు పరిశీలిస్తున్న అధికారులు

నరసన్నపేట, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు సరఫరా చేసే పలు సరకుల నాణ్యత తీరుపై ‘ఈనాడు’లో శనివారం పౌరసరఫరా.. నాణ్యత అరకొర శీర్షికన ప్రచురితమైన కథనంపై రెవెన్యూ, పౌరసరఫరాలశాఖల అధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నరసన్నపేట తహసీల్దార్ జల్లేపల్లి రామారావు శనివారం సమగ్ర విచారణ జరిపారు. పలు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి బియ్యం, కందిపప్పు నమూనాలను సేకరించారు. బియ్యంలో సుంకుపురుగులు ఉన్నట్లు గుర్తించారు. కందిపప్పును వినియోగించడంలో జాప్యంతో రంగు మారుతుంతోందని ఆయన తెలిపారు. పౌరసరఫరాలశాఖ సరకుల గోదాంలలో తరచూ సుంకు పురుగుల నివారణకు మందులను పిచికారీ చేస్తున్నారని, అయితే ప్రస్తుతం సుంకు పురుగుల ప్రభావం ఎక్కువగా ఉందని ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. బియ్యం గోదాంకు చేరేటప్పటికే పురుగులతో వస్తున్నట్లు గుర్తించామన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చెడిపోయిన ఆహార సరకులు ఉన్నట్టయితే వెంటనే సంబంధిత రేషన్ డీలరుకు సమాచారం ఇచ్చి మార్చుకోవాలని తహసీల్దార్ జల్లేపల్లి రామారావు వంట నిర్వాహకులకు సూచించారు. మరోపక్క అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరానికి మించి సరకులు తరలించడంతో వినియోగం లేక పాడైపోతున్నాయని ఆయన తెలిపారు. ఆయనవెంట గోదాం బాధ్యులు సరోజిని ఉన్నారు.

ఓ లారీడ్రైవర్ 2009లో గాజువాకలోని ఓ మహిళపై అత్యాచారం చేసి ఆపై హత్యచేశాడు. అంతుపట్టని ఈ కేసు ఛేదించడంలో నైపుణ్యాలు ప్రదర్శించారు.

ఓ దారి దోపిడీ కేసులో ఆరుగురు దొంగలను పట్టుకొని వారికి శిక్షలు పడేలా చేయడంలో ప్రతిభ కనబర్చారు. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయనకు ప్రశంసలతో పాటు అవార్డులు అందించాయి.

విశాఖలోని ఓ బంగారుదుకాణంలో కేరళకు చెందిన వ్యక్తి భారీ చోరీకి పాల్పడ్డాడు. కేరళ పోలీసుల సహకారంతో ఆయన దొంగను పట్టుకోవటమే కాకుండా బంగారం కూడా రికవరీ చేశారు. ఇందుకు గాను ఉత్తమ పరిశోధన అధికారిగా ప్రభుత్వం గుర్తించింది. ఈ ఏడాది హోంమంత్రి చేతులు మీదుగా ఈ అవార్డు తీసుకున్నారు.



నిఘా విభాగంలో పనిచేసిన సమయంలో ఉత్తమ సేవాపథకం వరించింది. రూ.కోట్ల రెవెన్యూ ఎగవేతలను అడ్డుకున్నందుకు ఈ ప్రోత్సాహకాలు అందాయి.

1991లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నర్సింహమూర్తికి ఇప్పటి వరకూ 400లకు పైగా పురస్కారాలు అందుకున్నారు. 26 ఏళ్ల సర్వీసులో ప్రజల మన్ననలు పొందడమే కాకుండా ఉన్నతాధికారుల మన్ననలు పొందారు.

అతని చేతికి కేసు వచ్చిందంటే అందులో దోషులకు శిక్ష పడాల్సిందే. అతి ఎంత కఠినమైన కేసైనా దాన్ని ఛేదించడంలో ఆయనది అందవేసిన చేయి. ముఖ్యంగా నేర పరిశోధన విషయంలో ఆయనకు ఆయనే సాటి. రెవెన్యూ ఎగవేతదారులకు ఆయన సింహస్వప్నం. కేసు ఎక్కడిదైనా, నిందితులు ఎక్కడున్నా చాకచక్యంగా వ్యవహరించి అత్యుత్తమ పరిశోధన నైపుణ్యాలు ప్రదర్శించి కేసులను ఓ కొలిక్కి తీసుకువస్తారు. ముఖ్యంగా అంతరాష్ట్ర దొంగల విషయంలో ఆయన దృష్టి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను మెచ్చుకునేలా చేసింది. అందుకే ఆయనకు ఈ ఏడాది రాష్ట్రపతి అవార్డు వరించింది. అతనే విశాఖపట్నం తూర్పు ప్రాంత ఏసీపీ నరసింహమూర్తి. ఆయన స్వస్థలం సంతకవిటి మండలం కావలి గ్రామం.

నేరస్థుల పాలిట నరసింహం

కేసుల ఛేదింపుల్లో దిట్ట గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ఈ ఏడాది రాష్ట్రపతి పురస్కారానికి ఎంపిక ఇదీ ఏసీపీ నరసింహమూర్తి ప్రతిభ

సంతకవిటి, న్యూస్‌టుడే

మారుమూల గ్రామంలో పుట్టి, ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకొని అపారమైన పరిశోధన నైపుణ్యాలను తన వశంచేసుకున్నారు. అత్యంత కఠినమైన పోలీసు ఉద్యోగంలో ఎన్నో కఠినమైన కేసులను ఛేదించి ఎంతో మంది ఉన్నతాధికారులతో శభాష్ అనిపించికున్నారు. ప్రజాసేవలో ఆతను తీసుకున్న కఠిన నిర్ణయాలు ఎంతోమంది అమాక ప్రజలకు న్యాయం కలిగించాయి. ఒకటి కాదు రెండు కాదు.. రాష్ట్రంలో ఏ పోలీసు అధికారి అతని విధుల్లో ఛేదించలేనన్ని కేసులను ఆయన ఛేదించి ఔరా అనిపించుకుంటున్నారు.

కఠినమైన కేసులు ఛేదించడంతో దిట్ట : నర్సింహమూర్తి విధి నిర్వహణలో ఉగ్ర నర్సింహుడిగా పేరుతెచ్చుకున్నారు. ఎంతోమంది పోలీసు అధికారులు ఛేదించలేదని కేసులను కూడా ఆయన ఛేదించి పలువురి మన్ననలు పొందారు. ముఖ్యంగా అంతరాష్ట్ర దొంగల ముఠాలు, అంతరాష్ట్ర హత్యాచారాలు, దారిదోపిడీ దొంగల ముఠాలు వంటి వాటిని పట్టుకొని నేరస్థుల పాలిట సింహస్వప్నంగా మారారు.



ఉత్తమ అవార్డు అందుకుంటున్న నరసింహమూర్తి (ఎడమ, దాచిన చిత్రం)

ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువు : రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన నర్సింహమూర్తి చదువంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే సాగింది. స్వగ్రామం కావలి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5 వతరగతి వరకూ చదువుకున్నారు. ఆరు, ఏడు తరగతులు అప్పటి వాల్తేరు యు.పి.పాఠశాలలో , 8,9, సిరిపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో , 1993లో పదో తరగతి తాడివలస ఉన్నత పాఠశాలలో చదివారు. ఇంటర్ ఆమదావలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో , డిగ్రీ గరివిడి శ్రీరామనగర్ కళాశాలలో , పీజీ ఏయూలో చదువుకున్నారు.

ఎస్సై స్థాయి నుంచి : సంతకవిటి మండలంలో శివారు గ్రామం కావలికి చెందిన అన్నెపు నరసింహమూర్తి 1991లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఆయన ప్రజలకు అందించిన సేవలకు పలు పురష్కారాలు అందుకుంటూనే ఉన్నారు. 1991లో భీమిలి ఎస్సైగా బాధ్యతులు స్వీకరించిన ఈయన పదోన్నతిపై విజయనగరం పోలీస్ శిక్షణ కేంద్రంలో సీఐగా విధులు నిర్వహించారు. 2014లో విశాఖ ఏసీపీగా పదోన్నతిపై నియమితులయ్యారు. 2014 నుంచి ఆయన విశాఖలో పలు కీలకమైన కేసులను ఛేదించి ఇటు ప్రజల్లోను, అటు ప్రభుత్వంలోనూ మంచి పేరు తెచ్చుకున్నారు.

ఇండియన్ పోలీసు మెడల్‌కు ఎంపిక: ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి కేంద్రం అందిస్తున్న ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి 12 మంది ఎంపికవ్వగా అందులో విశాఖపట్నం నుంచి ఇద్దరు ఉన్నారు. ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా విధులు నిర్వహించినందుకే ఆయనకు ఈ పురస్కారం వరించింది.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహమే : ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహంతోనే నేను ఈ స్థాయికి ఎదిగా. నా 26 ఏళ్ల సర్వీసులో 400పైగా అవార్డులు, రివార్డులు అందుకున్నా. ఇవన్నీ బాల్యం నుంచి అలవడిన క్రమశిక్షణ వల్ల వచ్చినవే. పెద్దలు చెప్పినట్టుగా వింటే బంగారు భవిషత్తుకు పునాదులు వేసుకోవచ్చు. బాల్యంలో నేర్చుకున్న విలువలే విధి నిర్వహణలో ఏ స్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నా ఎదుర్కొంటున్నా. రాష్ట్రపతి అవార్డుకు ఎంపికవ్వడం ఆనందంగా ఉంది.

- నరసింహమూర్తి, విశాఖపట్నం తూర్పు ఏసీపీ

స్టాఫ్‌నర్సుల మెరిట్ జాబితా విడుదల

45 ఖాళీలకు 975 దరఖాస్తులు ఈ నెల 23 వరకు అభ్యంతరాలు స్వీకరణ

గుజరాతీపేట(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిలాలోని వైద్య విధాన పరిషత్తు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రుల్లో 45 స్టాఫ్‌నర్సుల ఖాళీలను భర్తీ చేయడానికి విడుదల చేసిన నోటిఫికేషన్ ఆధారంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తయారుచేసిన ప్రొవిజనల్ మెరిట్ జాబితాను జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి ఆదేశంపై శ్రీకాకుళం వెబ్‌సైట్‌లో పెట్టామని, దరఖాస్తుదారులు పరిశీలించుకోవచ్చని జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ బొడ్డేపల్లి సూర్యారావు శనివారం తెలిపారు. 45 స్టాఫ్ నర్సుల ఖాళీలకుగాను 957 దరఖాస్తులు వచ్చాయని, మెరిట్ ఆధారంగా జాబితా తయారుచేసినట్లు వివరించారు. మూడు గైనకాలజిస్ట్‌ల పోస్టులకుగాను ముగ్గురు దరఖాస్తు చేశారని, ఆరు చిన్నపిల్లల వైద్య ఖాళీల భర్తీకి సంబంధించి ఒక్క దరఖాస్తు రాలేదని, అదేవిధంగా పది మంది మత్తు మందు వైద్యుల నియామకానికి సంబంధించి దరఖాస్తులు రాలేదని తెలిపారు. స్టాఫ్‌నర్సులు, గైనకాలజిస్ట్‌లు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.శ్రీకాకుళం.జీఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో తమ పేర్లు పరిశీలించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఆదివారం డీఎంహెచ్ఓ కార్యాలయంలోని తమ ఛాంబరులో జాబితా పెడుతున్నామని, అక్కడికి వెళ్లి చూసుకోవచ్చని చెప్పారు. సోమవారం డీఎంహెచ్ఓ కార్యాలయం ఆవరణలో సంబంధిత జాబితా అతికిస్తామన్నారు. దరఖాస్తుదారులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 23న సాయంత్రం అయిదు గంటలలోగా తమ కార్యాలయంలో తెలియజేయవచ్చని డీసీహెచ్ఎస్ డాక్టర్ సూర్యారావు తెలిపారు.

మహిళా ఉద్యోగిని విచారించిన పరిపాలనాధికారి

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రెవెన్యూశాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని శనివారం కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలనాధికారి రమేశ్‌బాబు విచారించి, ఆమె నుంచి వివరాలను సేకరించారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ తెలుపు రేషన్‌కార్డు కలిగి, తన కుమారునికి ఫీజు రియంబర్స్‌మెంట్, తదితర రాయితీలు పొందిన విషయమై ఫిర్యాదులు అందడంతో విచారణ చేపట్టారు. వాస్తవానికి సుమారు ఏడాదికి కిందటే ఫిర్యాదు అందినా రెవెన్యూ ఉద్యోగిని కావడంతో తొక్కి పెట్టే ప్రయత్నం చేసినా కుదరలేదని సమాచారం. విచారణ నివేదిక కలెక్టర్‌కు చేరిన తరవాతే తదుపరి చర్యలు ఉండవచ్చు.



మహిళా ఉద్యోగిని విచారిస్తున్న కలెక్టరేట్ పరిపాలనాధికారి రమేశ్

జెమ్స్ క్యాంపస్‌లో ఉచిత శిక్షణ

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: రాగోలు జెమ్స్ ఆసుపత్రిలో మెడిస్కిల్స్ బొల్లినేని మెడిస్కిల్స్ ఆధ్వర్యంలో నాలుగు నెలల పాటు మెడికల్ కోడింగ్ అండ్ బిల్లింగ్ కోర్సులో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సెంటర్ హెడ్ సీహెచ్.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల్లో చేరే ఎస్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి, భోజన, రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

29, 31 తేదీల్లో విద్యార్థులకు సదస్సులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ సాధనలో శాస్త్ర, సాంకేతిక రంగాల పాత్ర, వాగ్దానాలు, సవాళ్లు అనే అంశంపై సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎ.ప్రభాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 8 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు డివిజన్ స్థాయిలో స్వచ్ఛభారత్ సాధనలో శాస్త్ర, సాంకేతిక రంగాల పాత్ర, వాగ్దానాలు, సవాళ్లు అనే అంశంపై ఈ నెల 29న నిర్వహించే సదస్సులో 8 నిమిషాల పాటు తెలుగు, ఆంగ్లంలో ఉపన్యాసం ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎంపికైన వారితో ఆగస్టు 31న జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

22న సెక్యూరిటీ ఉద్యోగాలకు ఎంపిక

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్ పథకంలో భాగంగా వివిధ ప్రైవేటు కంపెనీల్లో సెక్యూరిటీ ఉద్యోగాలకు ఎంపిక కార్యక్రమం ఈ నెల 22న ఉదయం 9.30 గంటలకు ఎచ్చెర్ల టీటీడీసీలో నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ డా. జి.సి.కిశోర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు, పదో తరగతి ఉత్తీర్ణత, 167 సెం.మీ. ఎత్తు, 81-86 సెం.మీ. ఛాతి కొలత గల పురుష అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎంపిక కేంద్రం వద్దకు తమ రేషన్, ఆధార్ కార్డులతో పాటు విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్సు, రెండు పాసుపోర్టు సైజ్ ఫొటోలు, బయోడేటాతో హాజరుకావాలని కోరారు.

ఇదేనా పథకం అమలు తీరు?

చూడిపడ్డల అభివృద్ధి పథకంపై ఎమ్మెల్యే అసంతృప్తి

జలుమూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎస్సీ కులస్థుల అభివృద్ధికి ప్రవేశపెట్టిన చూడిపడ్డల అభివృద్ధి పథకం అమలు తీరుపై ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. జలుమూరులో శనివారం ఆయన మాట్లాడారు. పథకం కింద ప్రభుత్వం రాయితీపై అందించే రాయితీ సొమ్ము దళారుల జేబుల్లోకి వెళు తోందని, పథకం విఫలమైందన్నారు. ఎస్సీ కులస్థులకు ఉపాధి మార్గాలు అందించాలన్న లక్ష్యం నీరు గారుతోందని, దళారుల చేతిలో లబ్ధిదారులు మోసపోతున్నారన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

భిన్నలమదనాపురం (మందస), న్యూస్‌టుడే : మందస మండలంలోని భిన్నలమదనాపురం వద్ద జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సరియాపల్లి పంచాయతీ బంజరు జగన్నాథపురానికి చెందిన కార్జి లింగరాజు(35) దుర్మరణం చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... లింగరాజు తన ద్విచక్ర వాహనంలో పెట్రోలు వేసేందుకు మదనాపురం సమీపంలోని పెట్రోల్‌బంకుకు వెళ్లాడు. పెట్రోల్ పోయించుకొని హరిపురం వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ, ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈప్రమాదంలో లింగరాజు అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకొన్న సోంపేట ఎస్సై భాస్కరరావు, మందస పోలీసులు సంఘటనా స్థలం వద్దకు చేరుకొని ప్రమాద ఘటనను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సోంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందస హెచ్‌సీ సత్యనారాయణ తెలిపారు. లింగరాజుకు భార్య పార్వతి, ఆరేళ్లలోపు చిన్నారులు శిరీష, మనోజ్ ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన లింగరాజు తాపీ మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబాన్ని పెంచి పోషిస్తున్నాడు. అతని మృతితో ఆ కుటుంబం రోడ్డునపడింది.



సంఘటన స్థలంలో మృతిచెందిన లింగరాజు (అంతర చిత్రంలో) లింగరాజు (దాచిన చిత్రం)

ఇచ్ఛాపురం

పశువుల వ్యాధులతో అప్రమత్తంగా ఉండండి

రాజపురం (కవిటి) న్యూస్‌టుడే : పశువులకు వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి డా.వి.రమణ చెప్పారు. రాజపురంలో శనివారం మండల పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. జబ్బువాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజగోపాల్

చినుకుపడితే చిందరవందరే..!

(న్యూస్‌టుడే- సోంపేట)

చినుకుపడితే సోంపేటలో ఏ వీధిలో చూసినా రోడ్లన్నీ చిత్తడిచిత్తడిగా మారి అధ్వానంగా దర్శనమిస్తాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన రోడ్లు శిథిలావస్థకు చేరడంతో గోతుల్లో వర్షం నీరు నిలిచిపోతున్నాయి. దీంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్రధాన రోడ్లు, ఎన్నికఈ రోడ్లు పొడవునా గోతులు ఏర్పడడంతో నడిచేందుకు సైతం అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుంది. బురద, చెత్తాచెదారం, ఇతర ఇబ్బందులతో ప్రయాణికుల బాధలు వర్ణనాతీతం. ఇక వీధుల పరిస్థితిని పరిశీలిస్తే చిన్నచిన్న నీటికుంటల మాదిరిగా ఏర్పడడంతో స్థానికులతో పాటు పాదచారులు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయల మార్కెట్‌తో పాటు వీధులన్నీ బురద, చెత్తాచెదారాలు, మురుగునీటితో నిండిపోవడం, పందులు అక్కడ స్వైరవిహారం చేస్తుండడంతో సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు.



సోంపేట మెయిన్‌రోడ్డు పరిస్థితి



సూర్యవాసవీధి కూడలిలో దుస్థితి

లక్ష్యంతో చదివితేనే.. లక్షణమైన భవిత

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఒక లక్ష్యంతో, క్రమశిక్షణగా చదువుకుంటే, చక్కటి భవితకు నాంది పలికినట్లు అవుతుందని విశ్రాంత ప్రిన్సిపల్ ఎం.వెంకటరావు అన్నారు. శనివారం ఇక్కడ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన స్వాగతోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని, సత్కారం అందుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థినులకు చక్కటి సూచనలు చేశారు. సౌకర్యాల కోసం చూడకుండా, శ్రమించడమే పరమావధిగా చదువుకున్న ఇక్కడ విద్యార్థినులు ఉన్నతంగా ఎదిగారని తెలిపారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ బీవీ మోహన్ అధ్యక్షత వహించగా, వివిధ కళాశాలల నుంచి వచ్చిన ప్రధానాచార్యులు రాజగోపాల్, కృష్ణమూర్తి, రమణమూర్తి, రజనీకుమారి, జి.వరదానంలతో పాటు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మవల్లి, విశ్రాంత ఆచార్యులు పి.చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థినులు తమ ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

చంద్రన్న వైద్యసేవల సమాచారం

సోంపేట, న్యూస్‌టుడే: చంద్రన్న వైద్యసేవల సంచార వాహనం ద్వారా సోమవారం ఎం.ఎస్.పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ద్వారా కంచిలి మండలంలో నారాయణబట్టి, జక్కర గ్రామాల్లో వైద్యసేవలు అందించడం జరుగుతుంది.

వీకేపేటలో పెరిగిన ట్రాఫిక్

ఆక్రమణలతో చిక్కిపోయిన రహదారి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం పట్టణానికి, మండలానికి అనుసంధానంగా ఉండే వెంకటకృష్ణమ్మపేట(వీకే పేట) మార్గంలో నిత్యం ట్రాఫిక్ యాతన తప్పడంలేదు. గతంలో ఈ సమస్య తీవ్రంగా ఉండటంతో భారీ వాహనాలకు వన్‌వే మార్గంలో వెళ్లేలా పోలీసులు మార్చారు. అయినా పాఠశాలలు, కళాశాల వేళల్లో అటూ, ఇటూ భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో, ఒక వాహనానికే సరిపడా మార్గంలో ఇతర వాహనాలు చిక్కుకుపోతున్నాయి. పెద్దవాహనం కదిలితే గానీ, సైకులు ముందుకుసాగని పరిస్థితి. ఈమార్గంలోనే రెండు డిగ్రీ కళాశాలలు, మూడు ఉన్నత పాఠశాలలు, బ్యాంకు, సినిమాథియేటర్, ఓ జూనియర్ కళాశాల ఉన్నాయి. ఇవన్నీ వేలాదిమంది ప్రజలు, విద్యార్థులతో కూడుకున్నవే కావడం, స్కూల్‌బస్సులు ఈ మార్గంలోనే సాగడం, క్వారీ వాహనాల రాకపోకలు ఇటువైపుగానే జరగడంతో సమస్య ఉత్పన్నమౌతోంది. ఇప్పటికైనా ర.భ.శాఖాధికారులు, పురపాలకసంఘం అధికారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు స్పందించి ఈ మార్గాన్ని రెండు వరుసల మార్గంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.



వీకే పేటలో స్తంభించిన ట్రాఫిక్

అలరించిన అంధ కళాకారుల గానం

ఇచ్ఛాపురం: దేశభక్తి గీతమైనా, భక్తిగీతమైనా, సినీ పాటలైనా, పసందైన మధురగానాలైనా అలవోకగా చక్కటి స్వరంతో వినిపించిన అంధ కళాకారులు ఆహూతుల మన్ననలు అందుకున్నారు. సింహాచలంలోని స్వరనయన అంధుల ఉపాధి శిక్షణ, పునరావాస సంఘం ఆధ్వర్యంలో స్థానిక జ్ఞానభారతి విద్యాసంస్థ ప్రాంగణంలో ఈ గానాలహరిని నిర్వహించారు. సంస్థ కార్యదర్శి జోహర్‌ఖాన్ పర్యవేక్షణలో విద్యార్థులకు పలు పాటలు పాడి ఆకట్టుకున్నారు. ఆ పాత మధురాలు, సరికొత్త సినీగీతాలను కూడా ఆలపించారు. గాయకులలో పి.హేమలత, జె.స్వాతి, పి.సరస్వతి, ఎల్.చింటూ నాయక్, పి.అప్పారావు, బి.మూర్తిరాజు ఉన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వ పథకాలు

లొద్దపుట్టి (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి ప్రభుత్వం పలు పథకాలను అమలుచేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఇచ్ఛాపురం ఎంపీపీ దక్కత డిల్లీరావు పిలుపునిచ్చారు. శనివారం లొద్దపుట్టి జడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణరాజు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీపీ డిల్లీరావు, జడ్పీటీసీ సభ్యులు అంబటి లింగరాజురెడ్డి, ఏఎంసీ అధ్యక్షులు సాడి సహదేవరెడ్డి, గ్రామసర్పంచి ప్రతినిధి కొంతాల దేవరాజు పాల్గొని, విద్యార్థులకు భోజన పళ్లాలను వితరణ చేశారు. ఈసందర్భంగా మండలానికి, జిల్లాకు ఆదర్శంగా ఈ పాఠశాలను తీర్చిదిద్దాలని, అందుకు గ్రామస్థులంతా సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరశురాం, తులసయ్య, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు భోజన పళ్లాలను అందిస్తున్న ఎంపీపీ డిల్లీరావు

కళాశాల అభివృద్ధికి వెంకటరావు కృషి ప్రశంసనీయం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అభివృద్ధికి ప్రిన్సిపల్‌గా మారిన వెంకటరావు చేసిన కృషి ప్రశంసనీయమని తోటి ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం బాలికల జూనియర్ కళాశాల ప్రధాన ఆచార్యులుగా సుదీర్ఘ కాలం సేవలందించి, కళాశాలకు సొంత స్థలాన్ని సేకరించడంలో కీలకభూమిక పోషించారని ఆయనను కొనియాడారు. శనివారం కళాశాల ఆవరణలో మాస్టారు దంపతులకు ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ప్రస్తుత ప్రిన్సిపల్ బీవీ మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాలుర కళాశాల ప్రధానాచార్యులు రమణరావు, ఇతర ఆచార్యులు ఎన్‌వీ రమణమూర్తి, రాజగోపాల్, కృష్ణమూర్తి, సుధాకర్, రజనీకుమారి, వరదానం, చంద్రశేఖరం, పద్మనాభచౌదరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత ప్రిన్సిపల్‌ను సత్కరిస్తున్న అధ్యాపకులు

నడిచే 'దారి' ఏదీ?

(న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం)

మండలంలో శివారునున్న బెన్నుగానిపేట, ముచ్చింద్ర గ్రామాల రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయి. గతంలో రూ.కోటిన్నరతో మండపల్లి రోడ్డు కూడలి నుంచి బాలకృష్ణాపురం మీదుగా బెన్నుగానిపేట వరకు రోడ్డు నిర్మాణాన్ని పంచాయతీ రాజ్ శాఖాధికారులు చేపట్టారు. అయితే నిధులు సరిపోవని అర్ధంతరంగా పనులు నిలిపివేశారు. దాంతో బాలకృష్ణాపురం నుంచి బెన్నుగానిపేట వరకున్న కంకర రోడ్డు దారుణంగా ఉంది. పెద్దచెరువులు మాదిరిగా రోడ్డుపై వర్షం నీరు నిలిచిపోయింది. దీంతో నడిచేందుకు కూడా వీలులేని పరిస్థితిలో వాహన చోదకులు నానాపాట్లు పడుతున్నారు. ఈ మిగిలిన భాగాన్ని తారు రోడ్డుగా ముచ్చింద్ర ప్రధాన మార్గం వరకు వేయాలని నాలుగు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



బాలకృష్ణాపురం గ్రామం దాటిన తరువాత రోడ్డు పరిస్థితి ఇది

ఎన్ఐవోఎస్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలి

కంచిలి : వయోజన విద్యలో భాగంగా నిరక్షరాస్యులకు నిర్వహించే ఎన్ఐవోఎస్ పరీక్షలను మండలంలో విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. శనివారం గ్రామ సమన్వయకర్తల సమావేశం నిర్వహించారు. ఎంపీపీ లోలాక్షి మాట్లాడుతూ ఆదివారం నిర్వహించనున్న ఎన్ఐఓఎస్ పరీక్షలకు మండలంలోని 30పంచాయతీల పరిధిలో 1028 మందికి నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నట్లు వెంకటరావు తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఈ సాక్షరభారత్ కేంద్రాల పరిధిలో పంచాయతీ భవనాలు, సామాజిక భవనాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

కవిటి గ్రామీణం : సాక్షరభారత్ కేంద్రాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే పరీక్షలకు వయోజనుల హాజరుశాతం పెంపొందించాలని మండల సమన్వయకర్త ఎస్.జీవన్ అన్నారు. కవిటిలో శనివారం గ్రామ సమన్వయకర్తల సమావేశం నిర్వహించి పరీక్షల నిర్వహణలపై సూచనలు చేశారు. 21 గ్రామపంచాయతీలలో 1027మంది పరీక్షకు అర్హులుగా తెలిపారు.

ఇచ్ఛాపురం

దాతల ప్రోత్సాహం అవసరం

కవిటి, న్యూస్‌టుడే : విద్యాభివృద్ధికి దాతల ప్రోత్సాహం అవసరమని వక్తలు పేర్కొన్నారు. కవిటి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలకు స్థానిక శ్రీదేవి చింతామణి ఆటో యూనియన్ విద్యుత్తు ఉపకరణాలను శనివారం అందజేసింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నారాయణరావు, చందు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.బెనర్జీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఈదుపురం-బెల్లుపడ మధ్య పడవ ప్రయాణం

ర.భ.అధికారులకు పట్టదు.. ప్రజాప్రతినిధులకు తీరిక లేదు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నదిని దాటుతున్న అన్నదాతలు

ఈదుపురం(ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: ఈదుపురం గ్రామం నుంచి బెల్లుపడ రోడ్డు మార్గానికి చేరాలంటే గుండె దిటవుచేసుకొని పడవ ఎక్కాల్సిన పరిస్థితి. లేకుంటే 18 కిలోమీటర్ల ప్రయాణించాల్సిందే. అదికూడా 5 కిలోమీటర్ల వరకు వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో నడవాల్సి వస్తుంది. ఇది రోడ్లుభవనాల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల 8 గ్రామాల్లోని ప్రజలు పడుతున్న అవస్థ. ఇక్కడ నదిపై వంతెన నిర్మాణం జరుగుతోంది. ఇప్పటికే దాదాపు నిర్మాణం పూర్తికావల్సి ఉన్నా, సగం పనులు కూడా జరగలేదు. ఈ పరిస్థితిలో వర్షాలు కురుస్తుండడంతో నదిలో నీరు పోటెత్తింది. దాంతో నదిని దాటేందుకు రైతులు, కూలీలు, వ్యాపారులు నానాపాట్లు పడుతున్నారు. వంతెన నిర్మాణ గుత్తేదారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేయకపోవడంతో ప్రాణాలకు తెగించి నాటుపడవల్లో ప్రయాణిస్తున్నారు. బొడ్డబడ వద్ద వంతెన నిర్మాణం చేపడుతున్న పంచాయతీరాజ్ అధికారులు, వర్షాకాలంలో ప్రజల రాకపోకలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేస్తున్నారు. గత మూడేళ్లగా వారు ప్రజలకు సహకరిస్తుండగా, రోడ్లు, భవనాలశాఖ మాత్రం దృష్టి పెట్టకపోవడంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. అడిగే నాథుడు లేకపోవడంతో వారి ఆటలు సాగుతున్నాయని రైతులు, కూలీలు ఆందోళన చెందుతున్నారు. పడవలో వెళ్లి నదిని దాటేటప్పుడు ఏం జరిగినా, అందుకు ర.భ.శాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈదుపురం గ్రామస్థులు స్పష్టంచేస్తున్నారు.


పడవలో ప్రయాణిస్తున్న గ్రామస్థులు

నేడు బెంతోఒరియా సంఘం సమావేశం

కంచిలి, న్యూస్‌టుడే : నేడు కొక్కిలిపుట్టుగ పంచాయతీ ఆముదాలపుట్టుగ పరిధి శ్రీజామి ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో జిల్లా బెంతోఒరియా సంఘాల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివబీసాయి తెలియజేశారు. ఆదివారం ఉదయం 9 గంటలకు సమావేశం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా నూతన కార్యవర్గం ఎంపిక, బెంతోఒరియాల సామాజిక సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు.

తాటాకు తెగులుపై అప్రమత్తత అవసరం

జగతి (కవిటి) న్యూస్‌టుడే : తాటాకు తెగులుపై అప్రమత్తంగా ఉండాలని ఆముదాలవలస కృషి విజ్ఞానకేంద్రం కీటక శాస్త్ర నిపుణులు డా.అనిల్‌కుమార్ చెప్పారు. జగతి, బెజ్జిపుట్టుగ, బొరివంక పంచాయతీల పరిధిలోని పంట పొలాలను శనివారం పరిశీలించారు. తాటాకు తెగులు సోకడాన్ని గుర్తించి నివారణ చేశారు. పొలంలో నీరు బాగా తగ్గించి ఎకరానికి 10 కిలోల కార్బోఫోరాన్ త్రిజి గుళికలు వేయాలన్నారు. ఎం.పి.ఇ.ఒ.లు శ్రీకళ్యాణ్, జి.నవీన్‌కుమార్ ఆయనవెంట ఉన్నారు.

అందరి సహకారంతోనే విద్యాభివృద్ధి

రేఖాదేవిపురం(కంచిలి), న్యూస్‌టుడే : స్థానిక పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వ సాయంతో పాటు స్థానికుల సహాయ సహకారాలు ఉంటేనే విద్యాభివృద్ధి జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి ఎస్.శివరాంప్రసాద్ తెలియజేశారు. శనివారం రేఖాదేవిపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కప్పల కృష్ణారావు అందజేసిన బెల్టులు, బెల్టులు, బూట్లు ఇతర విద్యాపరికరాలను ఎంఈవోతో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సింహాచలం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ జగన్నాథం, స్థానిక ప్రముఖుడు కె.దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవనం కోసం ఆందోళన

కవిటి, న్యూస్‌టుడే : కవిటి చింతామణి కాలనీలో పాఠశాలకు భవనం కావాలని మహిళలంతా శనివారం ఆందోళనబాట పట్టారు. ఈ కాలనీలో ఉన్న పాఠశాలలో చాలినంత మంది విద్యార్థులు లేనందున రెండేళ్లక్రితం సమీప పాఠశాలలో దాన్ని విలీనం చేశారు. దీంతో ఖాళీగా ఉన్న పాఠశాల భవనాన్ని వెలుగుశాఖకు అప్పగించారు. అయితే తాజాగా వెలుగుశాఖకు సొంత భవనం సమకూరడంతో ఆ భవనాన్ని ఖాళీ చేసి అక్కడికి వెళ్లిపోవాలని కాలనీవాసులంతా పట్టుబట్టారు. ఆ భవనాన్ని తాము అంగన్వాడీ కేంద్రం లేదా విద్యుత్తు ఉపకేంద్రానికి ఇవ్వనున్నట్లు చెబుతూ మహిళలు శనివారం సాయంత్రం ఆందోళనకు దిగారు.


ఆందోళన వ్యక్తంచేస్తున్న మహిళలు

పుష్టికరమైన ఆహారం అందివ్వాలి

పురుషోత్తపురం (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: నిరుపేదలు చదువుకునేందుకు వీలుగా మధ్యాహ్నభోజన పథకం అమలుచేస్తున్నారు. ఈమేరకు విద్యార్థులకు నాణ్యమైన పుష్టికరమైన ఆహారాన్ని అందివ్వడం కనీస బాధ్యత అని పురుషోత్తపురం ఏపీ ఆదర్శ పాఠశాల వంటల నిర్వాహకులకు ఎంఈవో అప్పారావు సూచించారు. శనివారం ఈ పాఠశాల ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆరుబయట చేస్తున్న వంటలను ఆయన పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం పాఠశాల దస్త్రాలను పరిశీలించారు. ఆవరణలో చక్కటిరూపంలో మొక్కలు, వాటి మధ్య స్ఫూర్తిదాయక విగ్రహాలను నెలకొల్పడాన్ని గమనించి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. విద్యార్థులకు చక్కటి బోధన ద్వారా జిల్లాకు ఆదర్శం కావాలని ఎంఈవో సూచించారు. పాఠశాలప్రధానాచార్యులు రాజశేఖర్ కూడా పాల్గొన్నారు. అనంతరం ఎ.ఎస్.పేట ప్రాథమిక పాఠశాలను కూడా ఎంఈవో తనిఖీ చేశారు.


పురుషోత్తపురం ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్నభోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

తెరపై ఈనాడు

ఇచ్ఛాపురం : ఎల్‌మార్క్స్ సినిమా (శ్రీమణికంఠ), జయ జానకి నాయక, పూర్ణ - ఆనందో బ్రహ్మ సోంపేట : శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి, శివ - లై కవిటి : మహలక్ష్మి - నేనే రాజు నేనే మంత్రి, అశోక్ - లై -న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

జనరల్ నోటీసు

నా క్లయింటు అయిన బారువ గ్రామం కాపురస్థులు అయిన (1) గోకిటి చంద్రన్న, తండ్రి రామారావు, (2) గోకిటి పురుషు తెప్పల కళింతల, తండ్రి రామారావు, (3) గోకిటి హేమశేఖర్, తండ్రి రామారావు వారు ఇచ్చిన భోగట్టా మేరకు క్రింది జనరల్ నోటీసు ఇవ్వడమైనది. ఇందుమూలంగా యావన్మందికి తెలుపునది ఏమనగా! షెడ్యూలు దాఖలా పల్లం భూములు నా క్లయింటుకు వారి తాతగారు అయిన గోకిటి బీటు బాలకృష్ణుడు గారు వ్రాసిన వీలునామా ప్రకారం దఖలు పడి నా క్లయింటు యొక్క హక్కు అనుభవంలోనున్నవి. కావున ఇటీవల దిగువ షెడ్యూలు దాఖలా పల్లం భూములు నా క్లయింటుకు తెలియకుండా నా క్లయింటు యొక్క కుటుంబంతో సంబంధంలేని వ్యక్తులు అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నించు చున్నారు, వాక్లయింటుకు తెలియవచ్చినది. క్రింది షెడ్యూలు దాఖలా భూముల విషయమై ఇతరులు ఎవ్వరికీ ఎటువంటి హక్కు, అనుభవం లేదనియూ, మరియు ఎటువంటి క్రయ విక్రయాలు జరిపినచో, నా క్లయింటుకు బైండు చేయవని (వర్తించవని) ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

శ్రీకాకుళం జిల్లా వీకటి సొంపేట, సొంపేట సబ్ రి సొంపేట మండలం, సొంపేట పంచాయతీ , సొంపేట గ్రామంలో
1) సర్వే నెం. 171/2 లోయ. 0.27 సెంట్లు అనగా 0.108 హెక్టార్లు గల పల్లం భూమికి హద్దులు:
తూర్పు: పుట్ట పొట్టయ్యగారి పల్లం భూమి, దక్షిణ: యర్ర గున్నమ్మ గారి పల్లంభూమి, పశ్చిమ: సానా సోమేశ్వరరావు గారి పల్లంభూమి, ఉత్తర: గుడియా వారి చెరువు
2) సర్వే నెం. 14లో యం. 0.34 సెంట్లు అనగా 0.136 హెక్టార్లు గల పల్లం భూమికి హద్దులు:
తూర్పు: పుట్ట దుదిష్ట గారి పల్లంభూమి, దక్షిణ: చిత్రాక పకీరు గారి పల్లం భూమి, పశ్చిమ: చిత్రాక పకీరు గారి పల్లం భూమి, ఉత్తర: గుడియా వారి చెరువు.
సం/-XXX
(సి.హెచ్. భగవాన్లు)
న్యాయవాది, సొంపేట

సంక్షేమ పథకాలు చేరువ చేయడమే లక్ష్యం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: నిరుపేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వారికి చేరువ చేయాలని, అనేక పథకాలు ప్రజలకు తెలియడం లేదని తెలుగుదేశం పార్టీ శిక్షణశిబిరంలో వక్తలు పేర్కొన్నారని పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నందికి జానీ చెప్పారు. ఆయనతో పాటు పట్టణ తెలుగుయువత కార్యదర్శి మహమ్మద్ జిలాని, పదోవార్డు కార్యదర్శి మదుకిరణ్‌లు విజయనగరంలో మూడురోజుల పాటు శిక్షణ పొందారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పార్టీ కమిటీ ప్రతినిధులకు మూడురోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాకు చెందిన అప్పలనాయుడు డైరక్టర్‌గా వ్యవహరించే ఈ శిబిరంలో విద్యావంతులు పలు సూచనలు చేశారని, వాటిని ఇచ్ఛాపురంలోని శ్రేణుల ద్వారా అమలుచేయడమే తమ లక్ష్యమని జానీ పేర్కొన్నారు.


శిక్షణ ఇచ్చిన అతిథులతో ఇచ్ఛాపురం పట్టణ తెదేపా నాయకులు

మానవ జీవనంలో తేనెటీగల పాత్ర కీలకం

జగతి (కవిటి(గ్రామీణం)న్యూస్‌టుడే : మానవ జీవనంలో తేనెటీగల పాత్ర ఎంతో కీలకమని కృషి విజ్ఞానకేంద్రం కీటక శాస్త్రవేత్త డి.అనిల్ అన్నారు. ప్రపంచ తేనెటీగల దినోత్సవం సందర్భంగా జగతి బి.శేషు వ్యవసాయక్షేత్రంలో శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త అనిల్ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణలో తేనెటీగల పాత్ర అనిర్వచనీయమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వేలాది రకాల తేనెటీగలు మానవజీవనంలో ప్రభావం చూపుతున్నాయన్నారు. ప్రధానంగా పంటల పునరుత్పత్తి, ఆరోగ్య సమాజ నిర్మాణంలో మానవాళికి ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. దేశంలో అధిక రాష్ట్రాల్లో తేనెటీగల పరిశ్రమలు ఉపాధి బాట కనబరుస్తున్నాయన్నారు. మన రాష్ట్రంలో తేనెటీగల పరిశ్రమలను మరింత అభివృద్ధి చేయాల్సివుందన్నారు. ఈమేరకు ప్రభుత్వం అన్నివిధాలా చేయూతనందిస్తుందన్నారు. అయితే వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, సాంకేతిక అభివృద్ధి, పారిశ్రామిక కాలుష్యం వంటి అంశాలతో తేనెటీగల మనుగడకు ముప్పువాటిల్లే ప్రమాదం దాపురిస్తుందన్నారు. ఈమేరకు తేనెటీగల పరిరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యత కనబరచాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఎంపీఈవోలు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణతో భావితరాలకు గుర్తులు మిగల్చండి


యువతకు మొక్కలు అందజేస్తున్న గణపతి

కొర్లాం (సోంపేట), న్యూస్‌టుడే: స్వచ్ఛమైన గాలి, నీరు, సహజవనరులు భావితరాలకు అందించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ కనీసం ఓ మొక్క నాటి దాన్ని సంరక్షించాలని జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాంబుడ్డి గణపతి హితవు పలికారు. శనివారం బాలకృష్ణ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాగృతి సంస్థ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. మొదటిరోజున వివిధ గ్రామాలకు చెందిన యువజన సంఘాలకు 600 మొక్కలు ఉచితంగా అందజేసి వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

జింకిభద్ర (సోంపేట): ఉపాధిహామీలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాల్లో జింకిభద్ర అసిరిపోలమ్మ యువజన సేవా సంఘం సభ్యులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకున్నారు. శనివారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు జింకిభద్ర- పలాసపురం రోడ్డు పొడవునా మొక్కలు నాటారు. పాతచెరువు, ఎర్రచెరువు, కొనపలచెరువు, శ్మశానం, నేరంగట్టు చెరువుల పరిధిలో 550 మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు.

ఇచ్ఛాపురం: మానవాళి మనుగడకు మొక్కల సంరక్షణ ఎంతో అవసరమని, బడి, గుడి, రోడ్లు, చెరువు గట్లపై మొక్కల సంరక్షణ ఉద్యమంగా సాగాలని ఇచ్ఛాపురం పురపాలకసంఘం అధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి, కమిషనరు పూడి రవిబాబు పేర్కొన్నారు. శనివారం ఇచ్ఛాపురం పురపాలకసంఘం బాలికోన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి మొక్కలు నాటారు. గతేడాది నాటిన మొక్కలు బాగా ఎదుగుతున్నాయని విద్యార్థులను అభినందించారు. కంద్రవీధిలో రూ.లక్షతో సిమెంటురోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. వార్డు కౌన్సిలర్ రవిబెహర, ఇతర పెద్దలు కోటి, నారాయణ, పుర టీపీఎస్ ఫణికుమార్, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మవల్లి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

EENADU THE WAY CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

పేపర్ ప్లేట్, పేపర్‌గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టుద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ✆ 99511 33331, భీమవరం.

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



REAL ESTATE

PLOT FOR SALE

VUDA Plots for sale at Vizianagaram Ramanarayana Temple Nearby 200 Feet Bypass Road with Bank Loan facility. ✆ 7386778797, 8328000707.

భోగాపురం హైవే ఫేసింగ్ Vuda Approved ప్లాట్స్ సేల్. మీ పిల్లల బంగారు భవిష్యత్తు (చదువు/వివాహం)కై ఇప్పుడే ఇన్వెస్ట్ చేయండి. ✆ 9703174980.

WANTED

Wanted Shop / Place for Sale / Rent in Srikakulam Local area 100 Sft Contact: 9703461812.

SITUATIONS VACANT WANTED

ప్రముఖ ఫైనాన్స్ సర్వీసెస్ కంపెనీలో ఏరియాలవారీగా ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ ఏజెంట్స్ (M/F) పార్ట్/ ఫుల్‌టైం పనిచేయుటకు కావలెను. సంప్ర॥ J. శ్రీనివాస్ - 9701157111.

MBBS డాక్టర్ కావలెను. శ్రీకాకుళం జిల్లాలో మిషనరీ హాస్పిటల్‌లో పని చేయుటకు డాక్టర్ అర్జెంటుగా కావలెను. సం॥ 9440370558.

AGRIBUSINESS

రైతుమిత్రులకు శుభవార్త! రెగ్యులర్ పంటలువేసి చేతులు కాల్చుకునేకంటే అలోవెరా (కలబంద) సాగుతో అధిక లాభాన్ని పొందండి. పంట మేమే కొంటాం. ✆ 9491112639.

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం ఎర్రచందనం మలబారువేప, టేకు లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 97055 99599, 81850 37777.

స్ట్రాబెర్రి, స్టీలియా, దాయిజామా ప్లాంట్స్ కావలసినవారు కాంట్రాక్ట్ ఫార్మింగ్ చేయగల ఆసక్తిఉన్న రైతులు సంప్రదించండి: 9177769869.

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, ఎర్రచందనం, టేకు, మలబారు వేప మరియు పండ్లమొక్కలు లభించును. ప్రత్యేకతలు: 2 సం॥లు సర్వీసు & రీప్లేస్‌మెంట్. ✆ 80743 23184, 80966 69699.

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

NURSERY

ఇకో‌ఫ్రెండ్స్ నర్సరీ: మలబారువేప, ఆపిల్‌బెర్, డ్రాగన్ ఫ్రూట్స్, మామిడి, కొబ్బరి, అన్ని రకాల ఎవెన్యూ మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్ ✆ 98483 11236, 92466 51236.

AUTOMOTIVE

మీ కారు అమ్మాలనుకుంటున్నారా అయితే దానికి సరైన ధర ఇవ్వగలము మరియు ఎక్స్ఛేంజ్ కూడా చేస్తాము. మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా ✆ 9866319454

VEHICLES FOR SALE

(TATA 2518) 2007, 2008, 2009 మోడల్‌గల 10 టైర్ టిప్పర్స్ అమ్మకానికి కలవు. Contact: 7893209656, 9493435478.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

ఆల్కలైన్ వాటర్ ప్యూరిఫైడ్ డిస్ట్రిబ్యూటర్స్ AP లో కావలెను. జిల్లా స్థాయి డిస్ట్రిబ్యూటర్స్ ఎంపిక ఈ నెల 20న విజయవాడలో జరుగును. ఆసక్తి కల్గిన వారు సంప్ర॥ 7331125333

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం. తయారు అయినవి మేమే కొంటాం. వంశీ, Rjy. ✆ 93933 32227. (నో ఛార్జెస్)

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటీస్, పెటికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

ఫోటో ఫ్రేమింగ్ షాపు అమ్మబడును. ఫ్రేము కటింగ్‌మెషిన్, పిన్నింగ్ మెషిన్, ఫ్రేమ్ లెంతులు, రడీమేడ్ ఫ్రేమ్స్ మొత్తం ఫ్రేమింగ్ షాపుకి (గేలరీకి) కావలసిన మెటీరియల్. 9505066774.

మీ ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజెస్. 8510998157/ 315

1 Gram Gold Jewellery Wholesale ఫ్యాన్సీ వ్యాపారస్తులకు శుభవార్త గ్యారంటీడ్ CZ(AD) Jewellery with Advanced Micro Gold Plated ఐటమ్స్‌కు ఇండియాలోనే అందరికంటే క్వాలిటితో అతి తక్కువ ధరకు సప్లై చేయబడును. మీకు కావలసిన Designer Itemsను ఆర్డరుపై తయారు చేసి ఇవ్వబడును. Subhadra Designers, MVP Colony, VSKP-17. ✆ 8374541886 / 9177745425.

పుట్టగొడుగులలో గత 9 సం.గా పూర్తి అనుభవం గలవారిచే పెంపకం & శిక్షణ. పెంచిన వాటిని మేమే కొంటాం. తనుశ్రీ మష్రూమ్స్ ✆ 96766 99704. www.thanus-rimushroom9.com

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

పెట్టుబడిమాది వ్యాపారంమీది, శ్రీకాకుళం జిల్లాలోని అన్ని ప్రధాన కేంద్రాలలో ఐరన్ లేడర్స్ అమ్ముటకు, అద్దెకు ఇవ్వుటకు ఉత్సాహవంతులు కావలెను. సం॥ సెల్: 9989093620.

EDUCATION

Job Oriented Courses in Fashion Design, Interior Design, Photography, Hair & Beauty. Limited Seats only. ✆ 9533795795 / 9505427061.

Direct One Sitting 10th Class, Inter, B.Ed, MBA (Ent) B.Com, B.Sc, MA, M.Com (Dis), 100% Pass Visakhapatnam. ✆ 70328 36573.

Single Sitting 10th Class, Inter, Diploma B.Ed, MBA (Ent) BA, B.Com, B.Sc, MA, M.Com M.Sc (Dis) 100% Pass, Vizag-16 ✆ 82972 58659.

HEALTH CARE

రమేష్ దంతవైద్యశాల

డా॥ దానేటి రమేష్‌బాబు B.D.S

(దంతవైద్య నిపుణులు)

డే & నైట్ జంక్షన్, బ్రిడ్జి రోడ్, శ్రీకాకుళం

Ph: 08942-227878

పనిచేయు వేళలు

2 PM to 8 PM (ప్రతి రోజు)

9 AM to 1 PM (ఆదివారం)

గమనిక: క్లినిక్ గ్రాండ్ ఫ్లోర్‌కు మార్చబడినది

9492888806

PERSONAL CLASSIFIEDS

సాయి గణేష్ వర్క్స్

గణేష్ వీధి - పూండి బస్టాండ్

వినాయక విగ్రహాలు తయారు చేయబడును మరియు విగ్రహాలు అమ్మబడును. ఇచ్చట అన్ని రకముల మట్టికుండలు అమ్మబడును.

యండమూరి సూర్యనారాయణ

సెల్: **8464911076**

OLD AGE HOME

శ్రీనివాస ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9603323355/ 9951803355.

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9553731122 / 9640751122.

REAL ESTATE

FLAT FOR SALE

రాజధానికి ఏరియాలో N.H.5 ప్రక్కన I.T.HUB, హ్యాయ్‌లాండ్‌కి అతి సమీపంలో 2BHK, 3BHK అన్ని వసతులతో కలిగిన డీలక్స్ ఫ్లాట్స్ కలవు. ✆ 93930 64363

విజయనగరం గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్ (R.K. Township)లో 2 BHK 970 Sft, 3 BHK 1230 Sft Flats (Ready to occupy in 3 Months) అమ్మకం. Contact: ✆ 88864 44000.

శ్రీకాకుళం టౌన్‌దరి డెంటల్ కాలేజ్ పక్కన హైటెక్ ప్యారడైజ్ నందు ఉడా అప్రూవల్ 2 B/R 10,88,000/-, 1 B/R 7,82,000/- అమ్మబడును. బ్యాంకు లోన్ కలదు. 9959612342, 9440954867.

HOUSE FOR SALE

శ్రీకాకుళం జిల్లా పాలకొండ పట్టణం నాగవంశం వీధిలో D/No 9-1-60 స్లాబ్ ఇల్లు అమ్మకమునకు కలదు. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. Con: 9885984487.

LAND FOR SALE

శ్రీకాకుళంనకు అతిసమీపంలో శ్రీకూర్మంకు 1 KM దరి తారురోడ్డు దగ్గర 3 1/2 ఎకరాల మామిడి, జీడి మామిడి & రేకు చెట్లు గల కమర్షియల్ మెట్టు భూమి అమ్మకమునకు కలదు. సం॥ సెల్: 9490132341.

PLOT FOR SALE

VUDA Approved LIG, MIG, HIG Plots Sale in Bhogapuram NH-5 Facing. Good Investment Location. ✆ 9160249009, 8897206985.

OAKVALLY Villa Plots 120, 200Sq.Yards Available @ Oakridge School Compond, Vizag. Vijay Raju Ph: 9849024444

ఎచ్చెర్ల NH5కి ఫేసింగ్‌లో కేశవరెడ్డి స్కూల్‌కి సమీపంలో, వెంకటేశ్వర యూనివర్సిటీకి చేరువలో VUDA ప్లాట్స్ అమ్మకం. 75% బ్యాంక్ లోన్స్. 9666101148.

దసరా బంపర్ ఆఫర్: రాయల్ ఎన్‌ఫీల్డ్ విశాఖలో 6 లైన్స్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుకి అతి దగ్గరలో 167 చ॥గ॥ల ఉడా ప్లాట్ కొనండి బహుమతి పొందండి. ✆ 9542502535, 7794998417.

స్థిరాస్థి సిద్ధిరస్తు... వైజాగ్ to విజయనగరం గేటెడ్ కమ్యూనిటీ with L.P. నెం./ బ్యాంక్ లోన్ ఇండ్ల స్థలములు LIG, MIG, HIG & విల్లాస్. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఈ వారం మాత్రమే. ✆ 8978445498.

శ్రీకాకుళం P.N.కాలనీ జం॥ నుండి 2 కి.మీ॥ లోపు దుప్పలవలస దరి, 26x55, 26x50 సైజులు గల ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9052938906, 9154482214.

శ్రీకాకుళం కేశవరెడ్డి స్కూల్ ప్రక్కన NH-16 ఆధునిక సౌకర్యాలతో Vuda Approved Layout నందు Plots బ్యాంక్‌తో అమ్మకం చరణ్ గ్రూప్ ✆ 7337513338, 9640178437.

హైద్రాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబరిసిటి, స్టార్‌సిటి, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049/ 9394897637.

వుడాప్లాట్లు - వైజాగ్ భోగాపురం ఇంటర్నేషనల్ స్కూల్‌కి అతిదగ్గరగా 3KM సమీపంలో అతితక్కువ ధరకే & రఘు Engg కాలేజికి అతి సమీపంలో & ఆనందపురంలో కలవు. ✆ 9505047287 / 9505000633.

VZM పెద్దతాటివాడ గవర్నమెంట్ హైస్కూలు దగ్గర 444 గజాలు S/F, N/F. పైడి భీమవరం క్రిష్ణానగర్ లేఅవుట్‌లో 400 గజాలు అమ్మకం. Ph: 7702319585.

వుడా ప్లాట్స్ విజయనగరం సిటీకి చేరువలో తక్కువ ధరలో L.P. నెం. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. సైట్ విజిట్ కోసం. ✆ 8143172737.

VUDA LP No 69/2017 Plots For Sale at Kothavalasa Near Gold Star Junction with all Facilities Located Near by Cell: 8500940613.

ఆముదాలవలస రైల్వేస్టేషన్‌కు అతి చేరువలో మార్కెట్‌వెనుక 45x15, 45x24, 39x21, 36x40 కొలతలు గల ఇళ్ళ స్థలములు అమ్మకమునకు కలవు. Con: 9440937660.

రాగోలు వే - బ్రిడ్జి ఎదురుగా పాలకొండ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు 27 సెంట్లు విలువైన స్థలం అమ్మబడును. డా॥ DSB పట్నాయక్ సెల్: 9885175090.

SHOP FOR SALE

పాలకొండ RTC కాంప్లెక్స్ దరి పడమర రోడ్డునకు ఆనుకొని నూతనముగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము Shops for sale. ✆ 9848034900, 7981561299.

PROPERTY FOR SALE

తలపద్రలో పలాస రైల్వే క్రాసింగ్ గేట్ సమీపాన 20 మూరల వెడల్పు/ 40 అడుగుల పొడవుగల చదునైన భూమి రూ. 7,60,000.00 లకు అమ్మబడును. ✆ 09476002430

TOLET

అనకాపల్లి మెయిన్‌రోడ్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ 3000 అడుగులు మొదటి ఫ్లోర్ 3000 అడుగులు రెండవ ఫ్లోర్ 3000 అడుగులు ఈ 3 ఫ్లోర్లు మొత్తంగాగాని విడిగాగాని అద్దెకి ఇవ్వబడును. Ph: 9848186835, 9848160667, 9885385995.

VZM టౌన్ MRO ఆఫీస్ (Opp) న్యూబిల్డింగ్ నందు 1st ఫ్లోర్ 2000 Sft, 2nd ఫ్లోర్ 2000 Sft కమర్షియల్ షాపులు అద్దెకు కలవు. (బ్యాంకులకు, ఆఫీసులకు, ఏజెన్సీలకు అనుకూలం) Cont: 9440306691, 8019119104.

SITUATIONS VACANT WANTED

Marketing Officers Executives having Exp in Automobile & Spares Placements @ Vizianagaram Dist. ✆ 8688028261/ 9059536393.

Wanted Roomboys & Housekeeping Boys Food & Accommodation at Hotel in Gajuwaka Visakhapatnam. Contact: 99851 90996.

"Wanted" "Wanted" experi-enced Sales Men for Generic Medical Shops at Vizag experienced 10K to 12K. ✆ 7075341117, 9393100999.

Wanted Homeopathic Doctors for Homeo Trends Super Speciality Homeo Clinic, Vizag. Exp/Freshers can apply ✆ 9603854444.

రామకృష్ణ ఓల్డేజ్ హోం హైద్రాబాద్‌కు సూపర్‌వైజర్లు అకౌంటెంట్లు మేనేజర్లు OC/BCలు కావలెను. భోజనం + వసతి, మంచి జీతం కలదు. వయస్సు: 30 - 50 సం॥ చదువు: 10th - డిగ్రీ. నాగోల్ ✆ 9505124000/ 9505125000.

శ్రీ సౌత్‌ఇండియా ఓల్డేజ్ హోమ్‌లో ముసలివారికి, పేషెంట్‌లకు సేవ చేయుటకు 1 సం॥ అనుభవం, 20-35 సం॥ వయస్సుగల స్త్రీ/పు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీతం: 10 వేలు. హుకుంపేట, రాజమండ్రి. ✆ 77308 88377, 99851 25809.

హైద్రాబాద్ వృద్ధాశ్రమంలో 24 గం॥ పనిచేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, కావలెను. భోజన వసతితోపాటు 8-9 వేల జీతం ESI, PF సౌకర్యం కలదు. 8143071029/ 9603571029

ఆముదాలవలస గేటు, చెవిటమ్మతల్లి గుడి దగ్గర ఒక్కపూట ఇంటిపనిచేయుటకు ఆడ పనిమనిషి కావలెను. ఉ॥ 6 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు. జీ॥ 3,000/-. సంప్ర॥ 9666733267.

తోటపనివారు కావలెను. తెలంగాణ తోటలో ఉండి వ్యవసాయ పని చేయుటకు. ఫోన్: 9908003300 jobapphyd@gmail.com

LKG to II Std EM Maths, III to V Std EM Science, VIII to X Std EM Physics Teachers కావలెను. Trained వారికి ప్రాధాన్యత కలదు. Con: 8143147514.

అర్జంటుగా కావలెను: పవర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు B.Tech & dip, ITI (ఆల్‌బ్రాంచెస్), సేఫ్టీ, B.Sc, కెమిస్ట్రీ, ప్రొడక్షన్. జీ:- 10-40 వేలు. ✆ 90599 51150, 79935 03039.

శ్రీకాకుళం జిల్లా శ్రీరామ్ గ్రూప్‌లో పార్ట్‌టైంగా పనిచేయుటకు Rtd ఉద్యోగస్తులు, గృహిణులు, అగ్రి గోల్డ్, LIC, సహార, రియల్ ఎస్టేట్స్ ఏజంట్స్ పురుషులు/స్త్రీలు కావలెను. విద్యార్హత అవసరం లేదు. వయస్సు 30 సం॥ పైన. టార్గెట్‌తో సంబంధం లేకుండా ప్రతినెల జీతం రూ. 5500/- మరియు అద్భుతమైన కమీషన్. వివరములకు సంప్రదించండి. 9849824071, 8125024199.

పశ్చిమగోదావరి జిల్లా, తణుకులోగల దారం మిల్లులో పనిచేయుటకు ఆడ/ మగ హెల్పర్స్ కావలెను. ఉచిత వసతి & భోజనం. వెంటనే సంప్ర॥ ✆ 94922 26931.

SKLM, VZM జిల్లాలలో ఉద్యోగ అవకాశములు. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు- 8 వేలు. తరువాత 20 వేలు- 25 వేలు+ బైక్. Cont: 8978046473.

శ్రీకాకుళంలోగల మా HEG స్టోర్ నందు పార్ట్/ఫుల్ టైమ్ పనిచేయుటకు M/F కావలెను. సం॥ 7675038011.

అర్జంటుగా కావలెను. Vzm, SKLM వైజాగ్ ప్రైవేట్ కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులలో పనిచేయుటకు 10th to MBA జీ: 15,000 to 30,000 ✆ 76808 45674, 70322 26195.

పవర్‌ప్లాంట్, స్టీలు, ఆటోమొబైల్ కం॥లలో పనిచేయుటకు ITI డిప్లొమా, బి.టెక్ (ఆల్‌బ్రాంచ్) ఫైర్ & సేఫ్టీ, సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సెక్యూరిటీ (ఫుడ్+ వసతి) జీ:- 12,000 to 40,000 ✆ 88854 94368/ 76808 45674.

పైడిభీమవరం, వైజాగ్, Hyd ఫార్ములేషన్, MNC ఫార్మా కం॥లలో పనిచేయుటకు B.Sc, M.Sc, బి. ఫార్మా, M.ఫార్మా (QC, QA, R & D, ప్రొడక్షన్) ITI, డిప్లొమో, బి.టెక్ (ఆల్‌బ్రాంచ్) MBA (Fin & HR), స్టోర్స్ సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీ: 11,000 to 38,000 ✆ 70361 39196/ 88854 94861.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (విశాఖపట్నం)లో ముసలివారికి సేవచేయుటకు (M/F) కావలెను. వయస్సు 20-50 సం॥ భోజనం, వసతి మంచి జీతం ✆ 9951481122/ 9951491122.

మీ సొంత ఊరు/ మండలంలో పర్సనల్ లోన్స్ మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతి/యువకులు & టెలీకాలర్స్ కావలెను. ఆర్.యు.లోన్స్ డిస్ట్రిబ్యూషన్స్ సర్వీసెస్ ప్రై.లిమిటెడ్. ✆ 8374166683 / 7386719910.

బెంగుళూరు, హైదరాబాద్‌లలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్సు కావలెను. అర్హత: 10th పాస్, 8 గంటలు డ్యూటీ. జీతం: 12 నుండి 15 వేలు. సంప్రదించండి. ✆ 98660 99786.

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

హైదరాబాద్‌లో నూతనంగా ప్రారంభం కానున్న రెస్టారెంట్‌కు 10th/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువకులు సూపర్‌వైజర్స్‌గా/ స్టాల్‌బాయ్స్‌గా/ స్టీవార్డ్స్‌గా పని చేయుటకు కావలెను. & దోశ మాస్టర్లు/ కూరగాయల కటింగ్ మాస్టర్లు/ మాస్టర్ అసిస్టెంట్లు/ వంట మాస్టర్లు (ఆడ/మగ - నాన్‌వెజ్/ ఆంధ్రా బిరియానీ/పలావులు చేయుటకు కావలెను. వసతి + భోజనం ✆ 9032253733

HYD & Bng. నందు జాబ్ చేయుటకు 10th, Inter, ITI చదివినవారు అర్జెంటుగా కావలెను. Salary: 10 - 15,000. Accommodation Free. Cell: 8179486412.

గోపి's హనిమాన్ హోమియోహాల్ చిన్నబరాటం వీధి, శ్రీకాకుళం నందు పనిచేయుటకు అసిస్టెంట్ M/F కావలెను. అర్హత: 10th పాస్/ఫెయిల్ . సంప్ర॥ 9440024777.

శ్రీకాకుళం జిల్లాలో మండలాల వారీగా HDFC Bank DSA Executives కావలెను. సంప్రదించండి: 9550485944, 8919050522.

శ్రీకాకుళం టౌన్ బలగలో గల ప్రముఖ జిమ్‌నందు పనిచేయుటకు అనుభవంగల కోచ్ కావలెను / జిమ్‌ని మెంటైన్ చేయుటకు ఆసక్తి గలవారు కూడా సం॥ 7997991210.

బ్రాండెడ్ మొబైల్స్‌ను మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఇంటర్, 30 సం॥ల లోపు వయస్సు. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥: 8919665506. శ్రీకాకుళం

Wanted Physics Faculty For Higher Classes. First Half Only Salary Rs. 7,000/- Contact Oxford School, APHB Colony, SKLM.

MARKETING / SALES

Sales Executive required for marketing ISO 9001 Engine oils Delta Private limited company min. 3years sales experience two wheeler is must. apply to: sagarpetro @gmail.com

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325

TOURS & TRAVELS

దసరా రైలు యాత్రలు: 19/9/17 8 రో॥లు సంపూర్ణ కేరళ, కన్యాకుమారి, 8,800/- 10/10/17 10 రో॥లు డిల్లీ, ఆగ్రా, ఋషికేష్, "సీ" ట్రావెల్స్: 9032393835, 9985935597.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

15 రో॥ నవజ్యోతిర్లింగాల యాత్ర మరియు ద్వారక, షిరిడి, నాసిక్, ముంబాయి తేది. 31-10-17 పసుపతినాథ్ ట్రావెల్స్. Ph: 9676743487, 9394661433.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు

ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్

విశాఖపట్నం: ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు.
ఫీజు : రూ. 9500/–
శిక్షణ కాలం: 3 రోజులు (సెప్టెంబరు 1, 2, 3 తేదీలు)
సమయం: ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు.
శిక్షణ స్థలం : డాల్ఫిన్ హోటల్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం.
రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ ఈ నెల 31.
వివరాలకు 8008500280, 9618775577 నంబరులో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చు.
ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు VSP2 అని స్పేస్ ఇచ్చి మీ పూర్తి పేరు టైప్‌చేసి 56263579 కు SMS చేయండి. ఉదా: VSP2 B.SRINIVAS

న్యాయమూర్తులకు కార్యశాల



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎస్.కె.జైస్వాల్, చిత్రంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.రజని, జిల్లా జడ్జి వి.బి.నిర్మలగీతాంబ, రిసోర్స్‌పర్సన్ పి.మోహన్‌రావు



కార్యశాలలో పాల్గొన్న జిల్లాలోని న్యాయమూర్తులు

శ్రీకాకుళం లీగల్ న్యూస్‌టుడే : జిల్లా కోర్టు భవనంలో జిల్లాలోని న్యాయమూర్తులకు శనివారం కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టుపోలియో జడ్జి జస్టిస్ ఎం.ఎస్.కె. జైస్వాల్, మరో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.రజని, జిల్లా జడ్జి వి.బి.నిర్మలగీతాంబ, పదవివిరమణచేసిన జిల్లాన్యాయమూర్తి, రిసోర్స్‌పర్సన్ పి.మోహన్‌రావు, జిల్లాలోని న్యాయమూర్తులు పాల్గొన్నారు. మనోవర్తి, విడాకులు, గృహహింస చట్టం, ఎన్.ఆర్.ఐ వివాహాలు వారిపిల్లల సంరక్షణ తదితర అంశాలపట్ల చర్చించనున్నారు.



రైట్ సోదరుల పుట్టినరోజు కేక్‌ను కట్ చేస్తున్న జిల్లా ఎయిర్‌ట్రావెట్ అసోసియేషన్, రోటరీ క్లబ్ ప్రతినిధులు

రైట్ సోదరుల సేవలు చిరస్మరణీయం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: మానవాళికి ఎంతగానో ఉపయోగపడే విమానాలను కనుగొన్న రైట్ సోదరుల సేవలు చిరస్మరణీయమని ఎయిర్‌ట్రావెల్ అసోషియేషన్ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ వరదారెడ్డి అన్నారు. జిల్లా ఎయిర్‌ట్రావెల్ అసోషియేషన్, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఓ హోటల్‌లో ఆర్వెల్లిరైట్ సోదరుల జన్మదిన వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైట్ సోదరుల చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరదారెడ్డి మాట్లాడుతూ రైట్ సోదరులు విమానం కనుగొనడం వల్ల విదేశీయానం నేడు సులభతరం అయిందన్నారు. సామాన్యులు సైతం విమానయానం చేసే పరిస్థితి ఉండటం అభినందనీయమన్నారు. శ్రీకాకుళం ఎయిర్‌ట్రావెల్ అసోషియేషన్ అధ్యక్షుడు రోటేరియన్ నటుకుల మోహన్ మాట్లాడుతూ గంట విమాన ప్రయాణానికి నేడు రూ.2,500లు చెల్లిస్తే సరిపోయే పరిస్థితి రావటం సంతోషంగా ఉందన్నారు. విశాఖపట్నం నుంచి నేడు విదేశాలకు నేరుగా విమానాలు రాకపోకలు సాగించే స్థాయికి విశాఖ ఎయిర్‌పోర్టు ఎదగటం అభినందనీయమన్నారు. ఇంతవరకు విమానయానం చేయని నిరుపేదలకు రైట్ సోదరుల జయంతి సందర్భంగా ఎయిర్‌ట్రావెల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో విమానయాన ప్రయాణ అనుభవాన్ని ఉచితంగా కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ ప్రతినిధులు కె.వి.జె.రాధాప్రసాద్, డా.కె.సోమేశ్వరరావులతో పాటు వివిధ సంస్థలు, సంఘాలకు చెందిన ప్రతినిధులు వి.కొండబాబు, సీజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకూర్మనాథుని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

శ్రీకూర్మం(గార), న్యూస్‌టుడే : శ్రీకూర్మనాథ స్వామిని హైకోర్టు న్యాయమూర్తి టి.రజిని శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి పూజలు చేయించారు. ఆలయ అర్చకులు చామర్ల మురళీకృష్ణ ఆలయ విశిష్టతను, ద్వజ స్తంభాల చరిత్రను వివరించారు. అనంతరం ఆలయ ప్రదానార్చకుడు నృసింహచార్యులు స్వామికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు అందజేశారు. ఈవో శ్యామలాదేవి ఆలయ ప్రాంగణంలో ఉన్న తాబేళ్ల పార్కు, శ్వేతపుష్కర్ణి తదితర ప్రాంతాలను ఆమెకు చూపించారు.



హైకోర్టు న్యాయమూర్తి రజినికి ఆలయ విశిష్టతను వివరిస్తున్న అధికారులు

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్నికులాలు అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలను చూసుకోవటం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవటంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం 19వ తేదీ శనివారం మరియు 20వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించవచ్చు.

సూర్యమహల్ జంక్షన్, ఎలక్ట్రిసిటీ ఆఫీసు ఎదురుగా ,రాజ కాంప్లెక్స్, మార్గదర్శి బిల్డింగ్ శ్రీకాకుళం, ఫోన్ నెంబర్ 8008550133, 9177506554.

వరుడు లేక వధువులకు సంబంధించిన కార్డు సైజ్ ఫొటో మరియు ఐడి ప్రూఫ్(అధార్,/వొటర్ కార్డ్/లైసెన్స్) తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

ఎత్తిపోతల పథకాలను సకాలంలో పూర్తిచేయాలి

'బొంతు' పథకం టెండర్ల జాప్యంపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో వివిధ దశల్లో ఉన్న ఎత్తిపోతల పథకాలను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. శనివారం అమరావతిలో ఏపీ నీటిపారుదల అభివృద్ధి సంస్థ జేఎండి కె.వెంకటేశ్వరరావు, ఈఈ లక్ష్మీపతిలతో జిల్లాలోని ఎత్తిపోతల పథకాలపై సమీక్షించారు. ఈ నెల 25 నుంచి జలహరతి కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లాలోని నారాయణపురం, చినసాన, సుభద్రాపురం, నారాయణవలస, కుండపేట ఎత్తిపోతల పథకాలను పూర్తిచేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. నెలాఖరులోగా వీటిని ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. బొంతు ఎత్తిపోతల పథకానికి రూ.174 కోట్లు మంజూరు చేసి మూడు నెలలు గడుస్తున్నా టెండర్లను పిలవడంలో జాప్యం చేయడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే టెండర్లను పిలవాలని ఆదేశించారు. చౌడం, మద్దిగూడెం ఎత్తిపోతల పథకానికి హైడ్రాలజీ అనుమతులు వచ్చాయని, 10 రోజుల్లో అంచనాలను సిద్ధం చేసి టెండర్లు పిలవాలని మంత్రి తెలిపారు. త్వరితగతిన ఈ పథకాలను పూర్తి చేసి సాగునీటిని అందించాలని, పనుల నాణ్యతలో రాజీ పడకుండా చేయాలన్నారు.



అమరావతిలో నీటిపారుదల అభివృద్ధి సంస్థ అధికారులతో చర్చిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

మా శకం


నేనండీ దోమను.. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా నా పేరిట దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారు. నాకు గర్వకారణమే. మా నుంచి వ్యాప్తించే మలేరియా వ్యాధి వ్యాపిస్తుందని సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్నది ఈ రోజే. సరిగ్గా ఈ విషయాన్ని కనుక్కొని 120 ఏళ్లు అవుతోంది. మా కారణంగా మనుషులు చనిపోతుండటంతో మీరు మాపై యుద్ధమే ప్రకటించారు. మమల్ని అరికట్టడానికి మీరు ప్రయత్నిస్తున్నా మేము విజృంభిస్తూనే ఉన్నాం. మా జీవితాలు రెండువారాలే అయినా మేము ఇబ్బడిముబ్బడిగా వ్యాప్తి చెందడానికి కారణం మీరే. జిల్లాలో తీసుకోండి.. మేము వ్యాప్తిచెందడానికి అనువైన పరిస్థితులు ఉంటున్నాయి. ఎక్కడ చూసినా నీటి నిల్వలు, చెత్తాచెదారం, పాతటైర్లు, తాగిపారేసిన కొబ్బరిబోండాలు, వాడిపడేసిన ప్లాస్టిక్ టీ కప్పులు.. లే అవుట్లలో ఇళ్లు కట్టకుండా ఉంచేసిన ఖాళీస్థలాలు, తోటల్లోప్రాంతాలు, సరైన కాలువ వ్యవస్థ లేక వీధుల్లోనూ, రహదారుల్లో నీటి నిల్వలు మేము వ్యాప్తిచెందేందుకు సహకరిస్తున్నాయి. ఇక మన్యం కథ చెప్పనక్కర లేదు.


జిల్లాలో ఏటా పారిశుద్ధ్యం కోసం రూ.70 కోట్లు వ్యయం చేస్తున్నా, 292 మంది వరకు పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నా, మా వల్ల వచ్చే వ్యాధుల నియంత్రణకు ప్రత్యేకంగా ఓ విభాగాన్ని ఏర్పాటు చేసి ఏటాదీ రూ.45 లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నా మేము తగ్గడం లేదు. మా సత్తా చాటుతూనే ఉన్నాం. మా వల్ల జిల్లాలో ఇప్పటి వరకు 435 మంది మలేరియా బారినపడ్డారు, అందులో గిరిజన ప్రాంతానికి చెందిన వారే 392 మంది వరకు ఉన్నారని చెప్పడం తప్పు మమల్ని అరికట్టడానికి, నివారణకు గట్టి చర్యలు తీసుకున్న దాఖలాలేవీ. అదే మాకు శ్రీరామరక్ష. మావల్ల జిల్లాలో బోదకాలువ్యాధితో సుమారు 100 మంది ఇబ్బంది పడుతున్నారు. చికున్‌గున్యా 2, డెంగీ కేసులు 12 నమోదయ్యాయని చెబుతున్నా అంతకంటే ఎక్కువే నష్టాన్ని కలిగిస్తున్నాం.

ఎంటమాలజీ ఆపరేషన్, దోమలపై దండయాత్ర, డ్రై డే, స్వచ్ఛభారత్ అంటూ ఎన్నో కార్యక్రమాలు కోట్లు ఖర్చు పెట్టి చేపట్టినా వాటి అమలులో చిత్తశుద్ధి లేకపోవడం మాకు వరం. వ్యక్తిగతంగా చూస్తే ప్రజలు మా నుంచి రక్షణకు లక్షలు ఖర్చు పెడుతున్నారు. మమల్ని నివారించేందుకు ప్రభుత్వం మందుల పేరిట కోట్లు ఖర్చుపెడుతోంది. జిల్లాలో మమల్ని అరికట్టే పేరిట మందులంటూ వ్యాపారం చేస్తూ వ్యాపారవేత్తలు కోట్లు వెనకేసుకుంటున్నారు. మేము మాత్రం అన్నింటిని తట్టుకొంటూ కొత్తగా పుట్టుకొస్తూ మీకు ముచ్చెమటలు పట్టిస్తూనే ఉన్నాం.

వర్షాకాలం వచ్చిందంటే మాకు పండగే.. మీరు వ్యక్తిగత రక్షణ తీసుకోకపోవడమే మా జీవం నిలుస్తున్నాం. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, ఇంటి కిటికీలు, ఖాళీ ప్రదేశాల వద్ద మెస్‌లు ఏర్పాటు చేసుకోకపోవడం, దోమతెరలను వాడకపోవడం వల్ల మాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మీపై దాడి చేయగలుగుతున్నాం. మురుగు కాలువల్లో పూడిక తీసి నీరు పారేలా చూడకపోవడం మాకు వరం. జిల్లాలో చిత్తశుద్ధిలేని అధికారులు, ప్రజలను పట్టించుకోని ప్రజాప్రతినిధులు ఉన్నంత కాలం మేము జీవిస్తూనే ఉంటాం. మిమల్ని రోగాలపాలు చేస్తూనే ఉంటాం. మా నుంచి వ్యాధి రాకుండా మమల్ని కట్టడి చేయకుండా వ్యాధుల వచ్చాక వాటి నివారణకు, వైద్యానికి కోట్లు ఖర్చుపెట్టడం చూస్తే మాకు నవ్వుతెప్పిస్తోంది. ప్రభుత్వానికి మంచి ఉద్దేశమున్నా వాటి ఆచరణలో లోపమే మమల్ని మరింత బలవంతులను చేస్తోంది. మమల్ని అరికట్టే పేరిట చేపట్టే ప్రతి పథకంలోనూ అవినీతే. ఆ గుబ్బు చూస్తే మాకు చాలా ఆనందమేస్తుంది. ఎందుకంటే ఆ అవినీతి కూపంలోనే మేము పెరుగుతాం మీ నిర్లక్ష్యమే మా సంతంతి పెరగడానికి కారణం అవుతుంది. మేం మన స్నుపెట్టికుట్టామంటే ఇక మీరు ఏ ఆసుపత్రికో పరుగులు తీయాల్సిందే. ఇక ఉంటానండీ రాత్రవుతోంది... మాపనికి సమయమైంది.

సెలవా మరి... మీ దోమ..





నేడు ప్రపంచ దోమ దినోత్సవం

ఎంతో బరువు.. ఈ పుట్టగొడుగు!



టెక్కలి మండలం పెద్దసాన గ్రామానికి చెందిన బడగల అమ్మోజీరావు పొలంలో 1400 గ్రాముల బరువున్న పుట్టగొడుగులు పుట్టాయి. ఇంతకు ముందు ఎప్పుడూ ఇంత పెద్దపరిణామంలో పుట్టగొడుగులు చూడలేదని రైతు చెబుతున్నారు. ఈ విషయమై వ్యవసాయశాఖ డీడీ రవిప్రకాశ్ మాట్లాడుతూ భూసారం బట్టి అప్పుడప్పుడు ఇటువంటివి పుడుతుంటాయని, ఎటువంటి లోపాలుండవని, తినడానికి వినియోగించవచ్చునన్నారు.

టెక్కలి, న్యూస్‌టుడే

న్యూస్‌టుడే– రాజాం

ఒకప్పుడు నాయకుల పనితీరుపై పార్టీలు సర్వేలు చేసుకునేవి. జనం నుంచి వివరాలు రాబట్టేవి. వాటి ప్రకారం పని తీరు నిర్ధారించుకునేవి. ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రభుత్వమూ తన పనితీరుపై సర్వే చేయించుకుంటోంది. ప్రజల నాడి, బాధలు తెలుసుకుంటోంది. ఇది ఒక విధంగా ప్రజలకు వరమే! క్షేత్రస్థాయిలో జరుగుతున్న తప్పులు మొహమాటం లేకుండా నిర్భయంగా చెబితే ప్రభుత్వం దృష్టికి వెళ్తుంది. లబ్ధిదారులు, సమాజానికి న్యాయం జరుగుతుంది. మనకెందులే గొడవ అన్నట్లుగా క్షేత్రస్థాయిలో ఒకలా ఉంటే.. అంతా బాగనే ఉందన్న సమాచారం ఇస్తే మొదటికే మోసం వస్తుంది. తాజాగా చాలా ప్రభుత్వ విభాగాల నుంచి పలు ప్రశ్నలు సంధిస్తూ చరవాణిలకు సమాచారం వస్తోంది. ప్రశ్నలు, జవాబులు ఇచ్చి అభిప్రాయాలు చెప్పమంటున్నారు. అయితే కొంత మంది వాస్తవాలు చెప్పడం లేదు. తమ బాధ్యత కాదన్నట్లుగా తప్పించుకుంటున్నారు.

మరింత మెరుగైన పాలన

ప్రభుత్వం ఏది చేసినా జనం కోసమే.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే నిర్భయంగా చెప్పాలి. పథకాల అమల్లో అధికారులు, సిబ్బంది లంచాల కోసం డిమాండ్ చేసినా చెబితే సరిదిద్దుకునేందుకు వీలుంటుంది. పథకాలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు ప్రజల అభిప్రాయాలూ కీలకమే. మంచి సలహాలు అందిస్తే ప్రభుత్వం స్వీకరిస్తుంది. లబ్ధిదారులకు అందాల్సిన పథకాలు సకాలంలో అందకపోయినా, లోసుగులున్నా ఇలాంటి వాటిని తెలుసుకునే ప్రయత్నం ప్రభుత్వం వివిధ మార్గాల్లో చేస్తుంది. ప్రజలు ఉన్నదిఉన్నట్లు చెప్పాలి. ఇదే సందర్భంలో ఎక్కడా వ్యక్తిగత కక్ష సాధింపుతో చెప్పకూడదు. దీని వల్ల ప్రయోజనం ఉండదు.

– కాల్వ ధనంజయరెడ్డి, జిల్లా కలెక్టర్

సమాజ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తోంది. కాగితాలపై ఇవన్నీ బాగానే అమలవుతున్నట్లు అధికార యంత్రాంగం చూపిస్తుంటుంది. కాని క్షేత్రస్థాయిలో ఇవి ప్రజలకు చేరవవుతున్నాయా? లేదా? అన్న దానిపై పక్కా సమాచారం మాత్రం నేరుగా ప్రజల నుంచి ప్రభుత్వానికి చేరితేనే ప్రయోజనం ఉంటుంది. అందుకే చరవాణిల ద్వారా ప్రభుత్వ విభాగాలు సర్వే నిర్వహిస్తున్నాయి. అమలుపై వాయిస్ మెసేజ్ ద్వారా ప్రశ్నల వర్షం కురిపిస్తుంటారు. వీటికి జనం నిర్భయంగా, నిర్భీతిగా సమాధానం చెబితేనే ప్రయోజనం ఉంటుంది. క్షేత్ర స్థాయిలో తప్పులు సరిదిద్దడంతో పాటు లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది. దీనిపై ప్రత్యేక కథనం.

అడుగెయ్.. కడిగెయ్

అభివృద్ధి, సంక్షేమం అమలుపై ప్రభుత్వ సర్వే

ప్రజలు నిర్భయంగా నిజం చెబితేనే ప్రయోజనాలు

తప్పులు సరిదిద్దేందుకు సర్కారుకు వెసులుబాటు

చరవాణిల ద్వారా విస్తృతంగా వాయిస్ సర్వే



చెత్తశుద్ధిపై చిత్తశుద్ధి అవసరం..

జిల్లాలోని 1070 పంచాయతీల్లో చెత్త సంపద ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ముందుసాగుతున్నాం. ఇప్పటికే పొగిరి, వీరఘట్టం, సారవకోట పంచాయతీలు శిక్షణ కేంద్రాలుగానూ ఎంపికయ్యాయి. జిల్లాలోని 27 పంచాయతీల్లో ఏర్పాటు చేసిన చెత్త సంపద ఉత్పత్తి కేంద్రాలు ఏ దిశగా పయనిస్తున్నాయి. చెత్త సేకరణ, తరలింపుపైనా అప్పుడప్పుడు వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో నిజమేంతో చెప్పండి.

మీ రహదారి, కాలువలు మెరుగా...

పల్లెల్లో తాగునీటి సమస్య, రహదారులు, కాలువల పరిస్థితిపై పంచాయతీరాజ్‌శాఖ జనం అభిప్రాయాలు కోరుతోంది. ఉపాధిహామీ కింద సీసీ రహదారులకు 90శాతం నిధులు కేటాయించి పను చేపట్టారు. ఆ పనులు ఎలా ఉన్నాయి. మీఇంటి పక్కనున్న కాలువ పరిస్థితి తెలియజేయండి. నిర్భయంగా తెలియజేయండి.

‘దీపం’ వెలుగులివ్వాలి

పొగరహిత జిల్లాలో చేసేందుకు ప్రతీ ఒక్కరికి గ్యాస్ పొయ్యిలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గ్యాస్ పొయ్యిలు లేని 1.90 లక్షల కుటుంబాలకు దీపం పథకం కింద నేరుగా అందేలా చర్యలు తీసుకున్నారు. సర్వే చేపట్టి అందరికీ గ్యాస్ పొయ్యి లభించిందనే ఆధారంగా జిల్లాను పొగరహితజిల్లాగా ప్రకటించారు. ప్రభుత్వం దృష్టిలో జిల్లాలో అన్ని కుటుంబాలకు గ్యాస్ పొయ్యిలు ఉన్నట్లే! వాస్తవ పరిస్థితి ఎలా ఉంది. ప్రభుత్వ సర్వే నిజమేనా? నిర్భయంగా తెలపండి.

పింఛన్లు.. అందుతున్నాయా?

జిల్లాలో 2,89,266 మందికి ఆగస్టు నెలకు పింఛన్లు మంజూరయ్యాయి. ప్రతి నెల 5వ తేదీ నాటికి పింఛన్లు పంపిణీ చేయాలి. ప్రతి నెలా ఇబ్బందులు దృష్ట్యా దీని పదో తేదీ వరకు పెంచాం. నిర్ణీత గడువులోగా పూర్తి కాకపోవడంతో పదో తేదీ వరకు గడువు పెంచాల్సి వస్తోంది. ఆగస్టు నెలలో 12వ తేదీ వరకు గడువు ఇచ్చాం.. గతంలో 15వతేదీ వరకు గడువుపెంచిన ఘటనలూ ఉన్నాయి. దీనికి తోడు కొత్త పింఛన్లు మంజూరుకు జన్మభూమి కమిటీల సభ్యులు చేతివాటం చూపుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పింఛన్ల పంపిణీలోనూ కొంత మంది సిబ్బందిపై ఆరోపణలున్నాయి. మృతులు, వలసదారుల పింఛన్లు పక్కతోవ పడుతున్నట్లు అనుమానాలున్నాయి. పంపిణీ సక్రమంగా ఉందా.. పింఛన్లు అర్హులకు అందుతున్నాయా..ఆరోపణలు ఉన్నాయా. కొత్త పింఛన్లు అవసరమా? సిబ్బంది సరిగా పనిచేస్తున్నారా? నిర్ణీత గడువులోగా సక్రమంగా పంపిణీ చేస్తున్నారా? జన్మభూమి కమిటీ సభ్యులు సరైనవారినే సిఫార్సు చేశారా? నిజాయతీగా తెలపండి.

వైద్యసేవలు..అంతంతేనా?

జిల్లాలో సర్కారు వైద్యంపై చాలా విమర్శలు తలెత్తుతున్నాయి. అంతెందుకు జిల్లాలో రిమ్స్‌తోపాటు 77 పీహెచ్‌సీలు, 16 సీహెచ్‌సీలు, రెండు ప్రాంతీయ ఆసుపత్రుల ఉన్నా వైద్య సేవలపై విమర్శలు అంతంతమాత్రమేననన విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. నిజమేనా? ఆసుపత్రుల్లో వైద్య నిపుణులు, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందుల కొరత వెంటాడుతోందా? ఆధునిక వైద్యం అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితం ఇస్తున్నాయా? 69 శాతం మంది సొంత ఖర్చులతోనే వైద్యం చేయించుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ నిర్వహించిన ఆర్థిక సర్వేలో తేలిన విషయం నిజమేనా? నిర్భయంగా తెలియజేయండి.

చంద్రన్న బీమా.. పేదలకు ధీమానా?

కేవలం రూ.12 ప్రీమియంతో రూ.5 లక్షల వరకు పరిహారం పొందేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్నబీమా పేదలకు మేలు చేస్తోంది. జిల్లాలో ఇప్పటికే ఈ పథకం కింద 12,59,532 మంది చేరారు. ఇంత వరకు 4,169 మంది మృతి చెందినట్లు గుర్తించి 3,482 మందికి రూ.19.16 కోట్లు క్లెయిమ్‌లు అందించారు. నిర్ణీత గడువులోగా బీమా పరిహారం అందుతోందా లేదా? సకాలంలో పరిహారం బీమా సంస్థల చెల్లిస్తోందా?. ఏవైనా ఇబ్బందులుఉన్నాయా? ధైర్యంగా తెలపండి.

పక్కా ఇళ్లు.. బాగున్నాయా..

జిల్లాలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజనం, ఎన్టీఆర్ పట్టణ గృహ నిర్మాణ పథకాల కింద గత ఏడాది 12,500 ఇళ్లు మంజూరయ్యాయి. ఈ ఏడాది మరో 12,500 ఇస్తున్నారు. ఇవి అర్హులకు అందాయా? వీటి నిర్మాణాలు, బిల్లులు చెల్లింపులు అయ్యాయా? చెల్లింపులు సరిగా లేవా? ఇంకా నిధులు అవసరమా? మొహమాట పడకుండా నిజాలు తెలపండి.

రుణం..భారమా?

స్వయం ఉపాధి కల్పనకు మార్గం సుగమం చేసేందుకు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా పెద్ద ఎత్తును రుణాలు మంజూరు చేయిస్తున్నాం. 2017-18 ఆర్థిక సంవత్సరంలో బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.108.98 కోట్లతో 5,449 యూనిట్లు, ఫెడరేషన్ ద్వారా రూ.19.50 కోట్లతో 65 యూనిట్లు, కాపు కార్పొరేషన్ ద్వారా రూ.24 కోట్లుతో 1,200 యూనిట్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.86.38 కోట్లుతో 2,495 యూనిట్లు మంజూరు చేయాలన్నది లక్ష్యం. జన్మభూమి కమిటీలు ఇచ్చిన జాబితాలకు బ్యాంకర్లు కొర్రీలు వేశారా. రికవరీలు సరిగా చెల్లిస్తారన్న వారికే బ్యాంకర్లు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారా.. బ్యాంకర్లు అంగీకరించిన లబ్ధిదారులకు జన్మభూమి కమిటీలు ఆమోద ముద్ర వేయక పోవడంతో సమస్యలు తలెత్తాయా...లక్ష్యం చేరుకోకపోవడానికి కారణమేమిటి? యూనిట్లు గ్రౌండ్ ఎందుకు కాలేదు. బ్యాంకర్లు ఎందుకు సహకరించడం లేదు. జన్మభూమి కమిటీ తీరు.. బ్యాంకర్ల వ్యవహారం ఎలా సాగుతున్నాయి. సమస్యలేమిటి? అక్రమాలు చోటుచేసుకుంటున్నాయా? అర్హులకు అందుతున్నాయా? నిజమైన సమాచారమివ్వండి.

హుండీ ఉందండి... పుస్తకాలు వేయండి..

స్పందిస్తున్న దాతలు

గ్రంథాలయాలకు సమకూరుతున్న పుస్తకాలు

ఫలితమిస్తున్న అధికారుల ప్రయోగం

పాలకొండ, వీరఘట్టం గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రజల వద్ద వినియోగంలోలేని పుస్తకాల సేకరణపై దృష్టి పెట్టిన అధికారులు రెండు నెలల క్రితం గ్రంథాలయల్లో ప్రయోగాత్మకంగా పెట్టిన పుస్తక హుండీ మంచి ఫలితమిస్తోంది. దాతలు స్పందించి తమ వద్ద ఉన్న పుస్తకాలను గ్రంథాలయాలకు అందిస్తున్నారు. ఇళ్లలో భద్రపర్చుకోలేక చాలా మంది ఇప్పుడు ఆ పనే చేస్తున్నారు. ఇక విద్యార్థులు తరగతులు పెరుగుతున్న కొద్ది పాత పుస్తకాలు నిలువలు పెరిగిపోతుంటాయి. ఇక పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారి ఇళ్లలో చెప్పనక్కరలేదు. మార్కెట్‌లోకి వచ్చిన కొత్త పుస్తకాలను కొనుగోలు చేస్తుంటారు. ఇలా కొనుగోలు చేసిన పుస్తకాలు అధికమయ్యే సరికి ఇది వరకు పాత ఇనుప సామాన్ల వారికి, దుకాణాలకు విక్రయించేవారు. నేడు వారు ఈ పుస్తకాలను గ్రంథాలయంలోని హుండీలో వేస్తున్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు పుస్తకహుండీ కార్యక్రమం ద్వారా 3000 పుస్తకాలు గ్రంథాలయాలకు చేరినట్లు ఆ శాఖాధికారులు చెబుతున్నారు. జిల్లా కేంద్రంలో గ్రంథాలయానికి 200, నరసన్నపేట శాఖా గ్రంథాలయానికి 100, లావేరులో 50, శ్రీకూర్మంలో 45, పాలకొండలో 20, వీరఘట్టంలో 30, బారువలో 30, ఎచ్చర్లలో 55, ఇలా జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలకు దాతలు స్పందించి పుస్తకాలను అందిస్తున్నారు. వీటిని ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేసి దాతల పేర్లు నమోదు చేస్తున్నారు. ఇలా వచ్చిన పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచుతున్నారు.

మనిషిని పరిపూర్ణవంతుడిగా తీర్చిదిద్దే శక్తి పుస్తకానిదే. ప్రతి ఒక్కరి జీవితంలో దీని పాత్ర మరవలేనిది..చిన్ననాటి నుంచి చరమాక దశవరకు ఏదో ఒక రూపంలో ఇది ఉపయోగపడే ఉంటుంది. ఏ కొద్ది మందే వీటిని భద్రంగా అపురూపంగా దాచుకుంటారు. చాలా మంది కొని చదివిన తరువాత పడేయటమో, లేదా కిలోల లెక్కన అమ్మేడమో చేస్తుంటారు. కానీ, ఆ పుస్తకాలను అవసరమైన వారికి చేర్చగలిగితే ఎంతో మేలు చేకూరుతుంది. ఆ ఉద్దేశంతోనే ఉన్నతాధికారులు జిల్లాలోని శాఖా గ్రంథాలయాల్లో పుస్తక హుండీలను ఏర్పాటు చేశారు. పుస్తకం ఏదైనా ఈ హుండీలో వేయవచ్చు. వీటిని వారిపేరుతో గ్రంథాలయాల్లో ప్రదర్శించి పాఠకులకు అందుబాటులోకి తెస్తారు. లేవండి.. మీ వద్ద ఉన్న ఏ పుస్తకం ఉన్నా పారేయకుండా ఈ హుండీలో వేయండి.



మంచి ప్రయోగం

గ్రంథాలయాలకు పుస్తకాలు అందించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఇళ్లల్లో వృథాగా, వినియోగించని పుస్తకాలను సేకరించేందుకు పుస్తకహుండీలను ఏర్పాటు చేశాం. జిల్లాలో దీని ద్వారా మంచి స్పందన వస్తుంది. ఇప్పటి వరకు మూడు వేల పుస్తకాల వరకు గ్రంథాలయాలకు చేరాయి. వీటిని వెను వెంటనే సరిచేసి పాఠకులకు అందుబాటులో ఉంచుతున్నాం.

– సత్యనారాయణ, కార్యదర్శి, జిల్లా గ్రంథాలయశాఖ

కొత్తవి అందుబాటులోకి..

వీరఘట్టం గ్రంథాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన పుస్తక హుండీ వల్ల మంచి పుస్తకాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇందులో వివిధ పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలు ఉన్నాయి. వీటి వల్ల పాఠకులు పెరిగే అవకాశముంది. దాతలు ముందుకు వచ్చి పుస్తకాలను ఇందులో వేస్తున్నారు. ఇది సంతోషకర పరిణామం. దీని వల్ల పేద, నిరుద్యోగ యువతకు, మాలాంటి వారికి మేలు కలుగుతుంది. పాఠకుల సంఖ్య ఘననీయంగా పెరిగే అవకాశం ఉంది. అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.



– పవన్ కళ్యాణ్, విద్యార్థి, వీరఘట్టం.

వెలకట్టలేనివి...


పాతపట్నం, న్యూస్‌టుడే: ఒకరికి ప్రయోజనం... మరొకరికి అనవసరం. ఒకసారి చదివిన పుస్తకాన్ని మరొకరికి ఉపయోగపడేలా చేయాలన్న సంకల్పంతో పుస్తక హుండీ ఏర్పాటు చేసినట్లు పాతపట్నం శాఖా గ్రంథాలయాధికారి కాళ్ల రాజు పేర్కొన్నారు. శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన హుండీలో మహేంద్ర కళాశాల డైరెక్టర్ ఎస్.మధుబాబు తెలుగు సాహితీ పుస్తకాలతో పాటు పలు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను హుండీలో వేశారు. విశ్రాంత ఉద్యోగి వై.అప్పలస్వామి తన వంతు సహకారం చేస్తానన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎస్.మధుబాబు మాట్లాడుతూ వెలకట్టలేని పుస్తకాల్లో ఎన్నో ఉంటాయని అటువంటి పుస్తకాలు ఇటువంటి హుండీల ద్వారా ప్రతి ఒక్కరూ ఉపయోగపడేలా చేయడం గొప్పతనమన్నారు.



పాతపట్నంలో హుండిలో పుస్తకాలను వేస్తున్న దృశ్యం

స్వచ్ఛభారత్ స్ఫూర్తిం.. పాఠశాలకు కీర్తి

పంతులుపేట ప్రాథమిక పాఠశాలకు జాతీయ పురస్కారం



ఆమదాలవలస పట్టణం, ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే

ఒక మంచి ఆలోచనను ఆచరణలో పెడితే అద్భుతాలే జరుగుతాయని మారుమూల ప్రాంతంలో ఉన్న ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు నిరూపించారు. ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలోని అయిదో వార్డు పంతులుపేట ప్రాథమిక పాఠశాల ‘జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారం’ దక్కించుకోవడమే దీనికి ప్రత్యక్ష నిదర్శనం. పాఠశాలకు సంబంధించి విరామ ప్రధానోపాధ్యాయుడు సీపాన కృష్ణమూర్తి చేపట్టిన సంస్కరణల కారణంగా జిల్లాలో జాతీయ పురస్కారానికి ఎంపికైన ఏకైక పాఠశాలగా నిలిచిన ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలోని అయిదో వార్డు పంతులుపేట ప్రాథమిక పాఠశాల దీనికి ఉదాహరణ. స్వచ్ఛ పాఠశాలగా ఎంపికైన ఈ పాఠశాలకు జాతీయ పురస్కారంతో పాటు రూ.50 వేల నగదు ప్రోత్సాహకం కూడా త్వరలో దిల్లీలో బహూకరించనున్నారు.

పురస్కారం దక్కిందిలా..

పంతులుపేట ప్రాథమిక పాఠశాలకు 2014 జులై నెలలో జాతీయ స్వచ్ఛభారత్ బృందం సభ్యులు పరిశీలించారు. అనంతరం సెప్టెంబరు 2016, జులై 2017లలో రెండు సార్లు స్వచ్ఛభారత్ బృందం ఆకస్మికంగా పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. దీంతో జిల్లాలోనే ఏకైక పాఠశాలగా స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపిక చేశారు.

పచ్చదనంతో ఆహ్లాదంగా.. పాఠశాల ఆవరణ పచ్చదనంతో ఆహ్లాదంగా దర్శనమిస్తుంది. బొప్పాయి, దానిమ్మ, వివిధ పూల మొక్కలు పాఠశాల ఆవరణలో ఎంతో పచ్చదనంగా కనిపిస్తున్నాయి.






ఘన వ్యర్థాల నిర్వహణ

పాఠశాల ఆవరణలో చెత్త, రాలిపోయిన మొక్కలు, చెట్ల ఆకులను సేంద్రియ ఎరువులుగా మార్చుకోవడంతో పాఠశాల ఆవరణలో మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. దీనిపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారు.

పరిశుభ్రంగా మరుగుదొడ్ల నిర్వహణ: పూర్వపు ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి చేపట్టిన విధానాలతో పంతులుపేట ప్రాథమిక పాఠశాలలో గత మూడేళ్లుగా మరుగుదొడ్లను ఎంతో పరిశుభ్రంగా నిర్వహిస్తున్నారు. దీని కోసం పూర్వపు ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఇదే విధానాన్ని ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు జి.నరేశ్ పూర్తిస్థాయిలో అమలు చేస్తుండటంతో పరిశుభ్ర వాతావరణం ఏర్పడింది.

ఎంతో ఆనందంగా ఉంది



నేను పనిచేసిన పంతులుపేట పురపాలక ప్రాథమిక పాఠశాల జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపిక కావడంపై ఎంతో ఆనందంగా ఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో స్వచ్ఛభారత్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల స్ఫూర్తితో మొక్కల పెంపకం చేపట్టాం. ఫలితంగా ఈ పురస్కారం దక్కడంపై ప్రధానోపాధ్యాయునిగా పదవీ విరమణ పొందిన తరవాత కూడా పాఠశాలకు నా వల్ల గుర్తింపు రావడంతో ఎంతో గర్విస్తున్నాను.

– సీపాన కృష్ణమూర్తి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పంతులుపేట

మరింత స్ఫూర్తితో పనిచేస్తాం



పాఠశాలకు జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారం దక్కడంపై ఎంతో ఆనందంగా ఉంది. పాఠశాలను ఇలా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ విప్ కూన రవికుమార్, ఛైర్పర్సన్ తమ్మినేని గీత, కమిషనర్ రాముల సహకారం ఉంది. పాఠశాలను మరింత స్వచ్ఛంగా మార్చేందుకు కృషి చేస్తాం.

–జి.నరేశ్, ప్రధానోపాధ్యాయుడు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పంతులుపేట

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

భారత జాతీయోద్యమం

ప్రతిభ

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?

✪ వందేమాతరం ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?

ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.

1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి

జవాబు: 3



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.

I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్	A) 1870
II) బొంబాయి అసోసియేషన్	B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్	C) 1852
IV) పూనా సార్వజనిక సభ	D) 1851

1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.

I) జార్జి యూలె	A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ	B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు	C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు	D) కాన్పూర్

1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సెస్ 2) సెంట్రల్ ఫిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'భిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతరం ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతరం ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతరం ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లోఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-2	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

I would rather die than...



Writer
- M. Suresan



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
   Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.
2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
   Eg: Would you lend me your pen please?
3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
   Eg: I would he were here now. (= I wish he were....).
4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
   Eg: I would rather die than tell a lie.
5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
   Eg: I would like to visit America. (not possible right now).
6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
   Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)
7) 'Would' with 'not' means refusal to do something.
   Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English - వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).
Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.
b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.
Eg: He denied that he had stolen the book.
c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.



★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ *COULD* is i) the past form of can. It means being able to do something in the past.
Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).
Eg: I thought that he could help me.
ii) It is used in indirect speech too, in place of can.
Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.
iii) 'Could' expresses for probability.
Eg: He could be dangerous (= it is probable that he will cause danger).
iv) 'Could' in the question form expresses the politest form of request.
Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్టాత్మకమైన)
Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
Eg: His earnings are insignificant.

83 మంది హిందీ పండితులకు కౌన్సెలింగ్

కలెక్టరేట్(శ్రీకాకుళం),న్యూస్‌టుడే: ఎట్టకేలకు డీఎస్సీ-2002 హిందీ పండితులకు కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తయింది. గత ఏడాది ఇదే నెలలో ధ్రువపత్రాల పరిశీలన పూర్తయినప్పటికీ ఏడాది వరకు పోస్టింగ్ రాలేదు. దీంతో వీరంతా డీఈఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగారు. ప్రభుత్వం త్రిసభ్య కమిటీ వేశారు. దీంతో కమిటీ నిర్ణయం తీసుకున్న మీదట శనివారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డీఈఓ ఆబోతుల ప్రభాకరరావు కౌన్సెలింగ్ నిర్వహించారు. 85 మందికి గాను ఇద్దరు హాజరుకాలేదు. 83 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్షాభియాన్ పీఓ ఎస్.త్రినాధరావు, ఉపవిద్యాశాఖాధికారులు వి.ఎస్.సుబ్బారావు, వెంకటరావు, ఏడి పగడాలమ్మ, డీసీఈబీ కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


హాజరైన హిందీ పండితులు

శ్రీకూర్మం దేవస్థానంలో నేటి పూజలు

గార , న్యూస్‌టుడే : ఉదయం 6గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, సర్వదర్శనం. సాయంత్రం 7.30 గంటలకు నిత్య తిరువారాధన, మంగళాసనం. రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

నేడు ప్రైవేటు పాఠశాలల
ఐకాస అత్యవసర సమావేశం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా ప్రైవేటు పాఠశాలల ఐకాస అత్యవసర సమావేశం ఆదివారం నిర్వహిస్తున్నట్లు అపుస్మా ప్రతినిధులు వెంకటరావు, శ్రీకాంత్, లక్ష్మణరావులు, అప్సా ప్రతినిధులు జనార్ధనరావు, రామ్మోహనరావులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు పి.ఎన్.కాలనీలోని సాయి విద్యామందిరంలో ఈ సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఐకాస ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగాళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

యోగమంత్ర (ఉ.6:00)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
హోమియో (మ.2:00)
ఆయుష్ (మ.2:30)
అందరికి ఆరోగ్యం (మ.3:00)
బాడీ మైండ్ & సోల్ - అంతరంగం (రా.9:00, 11:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయతరమా - బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు - మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ - సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ - తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ - టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ - మ్యాకోరోని చీజీ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫీ ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ - ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360^{0}, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360^{0}, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360^{0}, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC: ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, మధ్యాహ్నం: 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, సాయంత్రం: 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, రాత్రి: 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, సాయంత్రం: 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, రాత్రి: 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా: ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, మధ్యాహ్నం: 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, సాయంత్రం: 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: ఉదయం: 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, మధ్యాహ్నం: 02-10 సినిమా : కరెంట్ తీగ, సాయంత్రం: 04-50 సినిమా: రేస్ గుర్రం, రాత్రి: 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO: ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, సాయంత్రం: 06-17 ది డార్క్‌నైట్, రాత్రి: 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

స్టార్ మూవీస్: ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, మధ్యాహ్నం: 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కాచ్ ట్రయల్స్, సాయంత్రం:04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, రాత్రి: 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB: ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, మధ్యాహ్నం: 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, సాయంత్రం: 05-49 సీడన్ రెక్స్, రాత్రి: 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD: ఉదయం: 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, మధ్యాహ్నం: 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, రాత్రి: 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

పంటలకు పొటాష్ ప్రాధాన్యం

పైరుకు పొటాషియం పోషకం తగినంత మోతాదులో అందినపుడు ఆరోగ్యంగా, దృఢంగా ఉంటుందని డాక్టర్ కేయల్.రావ్ గరికపాడు కేవీకే శాస్త్రవేత్తలు పి.వెంకటసుబ్బయ్య, జ్యోతి, రాజశ్రీ వివరించారు.

మొక్కల్లో జరిగే జీవ రసాయన క్రియలకు, ఆకుల్లో తయారైన పిండి పదార్థం ఇతర భాగాలకు చేరేందుకు, ఎంజైముల తయారీలోను పొటాష్ ఉపయోగపడుతుంది.

పైరుకు రోగ నిరోధక శక్తిని పెంచి పురుగులకు, తెగుళ్ళకు త్వరగా లొంగిపోకుండా చేస్తుంది. శాఖీయ భాగాలను, కాండాన్ని బలపరిచి నేలపై వాలిపోనీయదు.

గింజకట్టు పూర్తిగా బరువుగా ఉండి, గింజల నాణ్యత పెరుగుతుంది. ప్రత్యేకించి పండ్లు, కూరగాయల్లో ఉత్పత్తుల నాణ్యత పెరగడానికి దోహదపడుతుంది.

వర్షాభావ పరిస్థితులు, చలి వాతావరణం వంటి ప్రతికూల పరిస్థితులను పైరు తట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. పత్తి, మిరప, ఉల్లి, పసుపు, అల్లం, అరటి, వేరుసెనగ, కొబ్బరి మొదలైన పైర్లు పొటాష్‌ను అధికంగా తీసుకుంటాయి.

పొటాష్ లోపిస్తే..

ముదురు ఆకుల అంచులు ఆకుపచ్చని రంగు నుండి పసుపురంగుకు మారి ఎండిపోవడం, ఆకుల మొనలు గోధుమ రంగుకు మారి దిగువ భాగానికి విస్తరిస్తాయి.

పెరుగుదల నెమ్మదిగా ఉండి మొక్క గిడసబారుతుంది. కాండం బలంగా ఉండక సులభంగా వాలిపోతుంది.

త్వరితంగా చీడపీడలకు గురవుతుంది. దీంతో పంట నాణ్యత, దిగుబడి తగ్గిపోతుంది. పండ్లు, కూరగాయ పంటల్లో రంగు, రుచి, వాసన, రవాణాలో నిల్వ ఉండే గుణం బాగా క్షీణిస్తాయి.

పైర్లకు పొటాష్ పోషకాన్ని మ్యూరేట్ ఆఫ్ పొటాష్, సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వంటి సూటి ఎరువుల ద్వారా గాని పొటాష్ ఉన్న కాంప్లెక్స్ ఎరువుల ద్వారా గాని వేసి అందించవచ్చు.

మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం క్లోరైడ్) ఎరువు పూర్తిగా నీటిలో కరుగుతుంది. ఇందులో 60శాతం పొటాష్, 48శాతం క్లోరైడ్ ఉంటుంది. సాధారణంగా తెల్లని స్ఫటికాలుగా ఉంటుంది.

ముడి పదార్థం లభించిన ప్రదేశాన్ని బట్టి ఎరుపు, తెలుపు కలిపిన చిన్న పలుకులుగా ఉండవచ్చు. ఇది అన్ని రకాల నేలల్లో సాధారణ పైర్లకు వేసుకోవచ్చు.

క్లోరైడ్ వల్ల నాణ్యత దెబ్బతినే పొగాకు, బంగాళదుంప పైర్లకు మాత్రం వేయరాదు. ఈ పైర్లకు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి. సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం సల్ఫేట్) లో 50శాతం పొటాష్‌తో పాటు 18 శాతం గంధకం ఉంటుంది. ఇది నీటిలో పూర్తిగా కరుగుతుంది. ఇది అన్ని రకాల పైర్లకు వాడుకోవచ్చు. కానీ దీని ధర మ్యూరేట్ ఆఫ్ పొటాష్ కన్నా ఎక్కువగా ఉంటుంది. నాణ్యత కోసం పొగాకు, బంగాళదుంప, నిమ్మ, ద్రాక్ష, అరటి, మిర్చి పైర్లకు వాడుకోవచ్చు. పొటాష్ ఎరువులను మెట్ట పైర్లల్లో ఒకేసారి, మాగాణి ఆరుతడి పైర్లల్లో రెండు సార్లుగా విభజించి వేసుకోవాలి.


పొటాష్ లోపించిన ఆకు

మార్కెట్‌లో పొటాష్ ఎరువులు

మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (60శాతం), సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (50శాతం), 15-15-15, 14-35-14, 12-32-16, 10-26-26, 17-17-17, 19-19-19, 14-28-14 మొదలైనవి.

–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు (వ్యవసాయం)

వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులు

వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాలు ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.

గాలికుంటు వ్యాధి: ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలి గిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశు వైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యుమోనియా వ్యాధి: పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధిబారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.

– న్యూస్‌టుడే, పాలకోడేరు

తగునా.. ఈ చెలగాటం!

రిమ్స్ చిన్న పిల్లల విభాగంలో ఇరుకు గదుల్లో చిన్నారులకు చికిత్స

సెంట్రల్ ఏసీ, ఆక్సిజన్ లేవాయే

వైద్య పరికరాలు ఉన్నా ఏర్పాటు చేసుకోలేని వైనం


రిమ్స్ సర్వజన ఆసుపత్రి


ఒక్కొక్క వార్మర్‌లో ఇద్దరు వంతున చికిత్స పొందుతున్న శిశువులు

న్యూస్‌టుడే–గుజరాతీ పేట(శ్రీకాకుళం)

రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్) సర్వజన ఆసుపత్రిలోని చిన్న పిల్లల విభాగంలో 100 పడకలు ఉన్నాయి. వైద్య నిపుణులు ఉన్నారు. అత్యవసర చికిత్సకు అవసరమయ్యే వైద్య పరికరాలు ఉన్నప్పటికీ భవనాలు లేకపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య బిల్లులకు భయపడుతున్న ప్రజలు రిమ్స్‌లో ఉచితంగా వైద్యం పొందే అవకాశం ఉండటంతో ఇక్కడికి ధైర్యంగా వస్తున్నారు. అయితే ఇక్కడికి వచ్చాక ఇరుకు గదులు, ఒకే ఫొటోథెరపీ, వార్మర్లలో ఒక్కరికి చికిత్స చేయాల్సి ఉండగా ఒకే వార్మర్, ఫొటోథెరపీ యూనిట్‌లో ఇద్దరు వంతున శిశువులను ఉంచి చికిత్స చేయాల్సిన పరిస్థితి ఉందంటే రిమ్స్‌లో పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అయితే ఇవి మూడు విభాగాలుగా ఉన్నాయి. 50 పడకల జనరల్ వార్డు, పది పడకల ఎన్ఆర్‌సీ యూనిట్, 30 పడకల ఎస్ఎన్‌సీయూ వార్డులుగా ఉంటాయి. జనరల్ వార్డులో పడకలు అతి దగ్గర దగ్గరగా ఉండటంతో అనారోగ్యంతో ఉన్న పిల్లల తల్లిదండ్రులు చాలీచాలని స్థలంలో ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా పక్కనే ఉన్న మరో పడకలో చికిత్స పొందుతున్న బాలుడి తల్లిదండ్రులు తమ బిడ్డకు పక్క పడక నుంచి ఇన్‌ఫెక్షన్ సోకుతుందేమోనని భయాందోళనతో తప్పనిసరి పరిస్థితిలో చికిత్స చేయిస్తున్నారు. ఇక న్యూట్రీషన్ రీహెబిలిటేషన్ సెంటర్‌లోని పది పడకల తల్లిదండ్రులు ఇదే ఆవేదనతో ఉన్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే అప్పుడే పుట్టిన శిశువుకు(బరువు తక్కువతో జన్మించడం, నెలలు నిండక ముందు జన్మించడం, జన్మించిన వెంటనే సమస్యలు ఏమైనా ఉంటే తక్షణ చికిత్స అందించడానికి) ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్(ఎస్ఎన్‌సీయూ) పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. వాస్తవానికి ఈ విభాగంలో 30 వార్మర్లు ఉండాలి. కాని పదింటిలోనే ఒక్కొక్క వార్మర్‌లో ఇద్దరేసి వంతున శిశువులను ఉంచి, చికిత్స చేస్తున్నారు.

చిన్న పిల్లల విభాగంలో తప్పనిసరిగా సెంట్రల్ ఎ.సి., సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఉండాలి. ఈ రెండు లేకపోవడంతో చిన్న పిల్లల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారాయి. వాస్తవానికి చిన్న పిల్లల విభాగాన్ని ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రారంభించిన మాతా, శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. అయితే ఈ భవనంలో చిన్న పిల్లల విభాగానికి అవసరమైన సౌకర్యాలు కల్పించకపోవడంతో పాత భవనంలోనే కొనసాగిస్తున్నారు.

ఇరుకు గదుల్లోనే: 100 పడకల చిన్నపిల్లల విభాగంలో విశాలమైన గదులు లేకపోవడంతో ఇరుకు గదుల్లో కొనసాగిస్తున్నారు. ఈ కారణంగా ఒకే మంచం వద్ద చికిత్స పొందుతున్న పిల్లల బంధువులు చేరడంతో పక్కనే చికిత్స పొందుతున్న మరొక శిశువు ఇబ్బందికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలి.

ప్రైవేటుకు తరలుతున్న కేసులు: రిమ్స్ చిన్న పిల్లల విభాగంలో వైద్యనిపుణులు ఉన్నప్పటికీ, అత్యవసర చికిత్స అందించే వైద్య పరికరాలు ఉన్నప్పటికీ, ఆర్థికంగా స్థోమత ఉన్న వారు మాత్రం ఇక్కడ చికిత్స చేయించుకోవడానికి ముందుకు రావడం లేదు. రిమ్స్‌లో ఎన్ఆర్‌సీ యూనిట్, ఎస్ఎన్‌సీయూ విభాగం ఉన్నప్పటికీ ఇక్కడ నిర్వహణ చక్కగా లేకపోవడంతో పిల్లల ప్రాణాలు కాపాడుకోలేమనే భయంతో ప్రైవేటు ఆసుపత్రులకు తరలుతున్నారు.

వైద్యుల కొరత: వంద పడకల చిన్న పిల్లల విభాగంలో వైద్యుల కొరత పట్టిపీడిస్తోంది. ఒక ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులు మాత్రమే ఉన్నారు. వీరు ఇటు ఒ.పి. విభాగం చూడటానికి, వార్డుల నిర్వహణ, ఎస్ఎన్‌సీయూ, ఎన్ఆర్‌సీ, తదితర విభాగాలు చూడటానికి ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి స్థాయి వైద్య సిబ్బందిని నియమిస్తే కాని పరిస్థితి చక్కబడదన్నది వాస్తవం.

అన్ని వసతులు కల్పించి మారుస్తాం



రిమ్స్ చిన్న పిల్లల విభాగానికి మంచి డిమాండ్ ఉంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో బిల్లులు ఎక్కువగా వసూలు చేస్తుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రిమ్స్‌లో ప్రసవం అయ్యే కేసులే కాకుండా అత్యవసర చికిత్స అవసరమైన వారు కూడా తమ పిల్లలను చికిత్స కోసం తీసుకువచ్చి ఇన్‌పేషంటుగా ఉంచుతున్నారు. ఎన్ఐసీయూ, ఎన్ఆర్‌సీ విభాగాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స అందించాలంటే ఒక రోజుకి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు బిల్లు అవుతోందని పిల్లల తల్లిదండ్రులు చెబుతున్నారు. రిమ్స్‌లో చిన్న పిల్లల విభాగానికి అవసరమయ్యే అన్ని వైద్య పరికరాలు, ఫొటోథెరపీ యూనిట్లు, వార్మర్లు ఉన్నాయి. స్థలాభావం వల్ల ఏర్పాటు చేయలేకపోతున్నాం. కొత్త భవనంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి తరలిస్తాం. తల్లిదండ్రులు కొంత మేరకు సహకరించాలి. **-డాక్టర్ బీసీహెచ్.అప్పలనాయుడు, ఆర్.ఎం.ఒ.**


చిన్న పిల్లల విభాగంలో దగ్గర దగ్గరగా ఉన్న పడకలు

2013 భూసేకరణ చట్టాన్ని వర్తింపజేయలేం

మైనర్లకు ప్యాకేజీ ఇవ్వడం సాధ్యపడదు

96 శాతం సమస్యలు పరిష్కరించాం

అనర్హులకు ఇచ్చే ప్రసక్తే లేదు

విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కె.ధనంజయరెడ్డి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వంశధార నిర్వాసితుల సమస్యలను 96-97 శాతం పూర్తి చేశామని, అక్కడక్కడ భవనాలకు చెల్లించాల్సి ఉందని, దానిని కూడా చెల్లించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా వారికి చెల్లించేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ నెల 23న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన చివరి వ్యక్తి వరకు పరిహారం చెల్లిస్తామని, అలాగని అనర్హులకు ఎలాంటి ప్యాకేజీ ఇచ్చే ప్రసక్తే లేదని తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వంశధార ప్రాజెక్టుపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టాన్ని వర్తింపజేయలేమని, 2006లోనే మొత్తం భూసేకరణ పూర్తయ్యి ఆ భూమిని ఇరిగేషన్ శాఖకు బదలాయించినట్లు చెప్పారు. దీని వల్ల 2013 చట్టం ద్వారా ఇవ్వడానికి వీలుపడదని చెప్పారు. అదేవిధంగా పాత, కొత్త చట్టాల్లో మైనర్లకు ప్యాకేజీ ఇవ్వాలనేది ఎక్కడా లేదన్నారు. దీంతో వీరికి ప్యాకేజీ వర్తించదని తెలిపారు. గత 10-15 రోజుల్లో ప్రాజెక్టు పనుల వద్ద జరుగుతున్న పరిణామాల కారణంగానే పోలీసులను రంగంలోనికి దించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

సంయమనంతో జిల్లా యంత్రాంగం

జిల్లా యంత్రాంగం ఎంతో సంయమనం పాటిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. నిర్వాసితులు చట్టాన్ని తమ చేతిలోనికి తీసుకోవడం సరికాదని, అయినప్పటికీ వారికి అన్ని విధాలా చెబుతున్నామన్నారు. కర్రలు చేత పట్టి దాడి చేసేందుకు దిగడం మంచి సంప్రదాయం కాదన్నారు. పనులను చేస్తున్న జేసీబీ డ్రైవర్‌పై దాడి చేసేందుకు ప్రయత్నించారని, ఈ సమయంలో అడ్డుకునేందుకు వెళ్తున్న పోలీసులపై కూడా దాడి చేయడం వల్ల కేసులను నమోదు చేయాల్సి వచ్చిందన్నారు. దాంట్లోనూ మహిళలు, వృద్ధులను తప్పించామని కలెక్టర్ తెలిపారు.

2006-2007లో 11,687 ఎకరాల భూమిని సేకరించేందుకు చర్యలు చేపట్టామని, ఎకరాకు రూ.1.33 లక్షలను అప్పటి ధరల ప్రకారం చెల్లించామని తెలిపారు. ప్రాజెక్టు కింద నిర్వాసిత కుటుంబాలు 7,104 ఉన్నట్లు అంచనా వేశామని, దీంట్లో 6,858 మంది ఇళ్ల స్థలాలకు అర్హులని గుర్తించామని, వీరిలో 4,785 మందికి పట్టాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. మిగిలిన వారు ముందుకు రాకపోవడంతో 2016లో విడుదలైన ఉత్తర్వుల మేరకు 1,582 మందికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ.5 లక్షల చొప్పున చెల్లించినట్లు తెలిపారు. యూత్ ప్యాకేజీ కింద 1,544 మందికి రూ. 5 లక్షల చొప్పున అందించినట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా పీడీఎఫ్‌లో మిస్ అయిన 331 మందిని ప్యాకేజీలో అదనంగా చేర్చామన్నారు. మొత్తంగా 6,367 మందికి రూ. 305.65 కోట్లు పంపిణీ చేశామని, 4,700 కట్టడాలకు పరిహారం చెల్లించినట్లు తెలిపారు. దీనికి అదనంగా 1,230 కట్టడాలను గుర్తించామని, వాటికి కూడా చెల్లింపులు చేశామన్నారు. సమస్యలపై చర్చించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని కలెక్టర్ వివరించారు.


పొలం గట్లు తొలగిస్తున్న దృశ్యం

యుద్ధప్రాతిపదికన నిర్వాసిత కాలనీల్లో మౌలిక వసతులు

యుద్ధప్రాతిపదికన నిర్వాసిత కాలనీల్లో మౌలిక వసతులను కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రూ.3.20 కోట్లతో అంచనాలను రూపొందించామని, తక్షణమే పనులు కూడా ప్రారంభమవుతాయని, ఇప్పటికే ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా ఎస్పీ త్రివిక్రమవర్మ, జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధరబాబు, అదనపు ఎస్పీ షేక్ షరీన్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'వంశధార' పనులు


పనులను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో ఆర్.గున్నయ్య, తహసీల్దార్ కాళీప్రసాద్

హిరమండలం, న్యూస్‌టుడే: వంశధార నిర్వాసిత గ్రామాలు తులగాం, దుగ్గుపురం, పాడలి గ్రామాల పరిధిలో పంట పొలాల గట్లు, పంటల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. శనివారం పాలకొండ ఆర్డీవో ఆర్.గున్నయ్య, తహసీల్దార్ ఎం.కాళీప్రసాద్, వంశధార ఇంజినీర్లు పనులు పరిశీలించారు. నివేదికలు ఎప్పటికప్పుడు కలెక్టర్‌కు అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఆర్డీవో మాట్లాడుతూ 30 దమ్ము ట్రాక్టర్లు, ఆరు పొక్లయినర్లతో పనులు చేపడుతున్నామన్నారు. నిర్వాసిత గ్రామాల్లో పోలీసుల పహారా కొనసాగుతోంది. రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ పనులు కొనసాగిస్తున్నారు.

ఇళ్లు, యూత్ ప్యాకేజీల కోసం వినతుల వెల్లువ

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వంశధార నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రత్యేక ఫిర్యాదుల విభాగానికి ఇళ్ల పరిహారం, యూత్ ప్యాకేజీలకు సంబంధించి వినతులు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధరబాబు, జేసీ-2 రజనీకాంతరావులు శనివారం కలెక్టర్ కార్యాలయంలోని జేసీ ఛాంబర్‌లో వినతులను స్వీకరించారు. ఇరపాడు, కోరాడ కాలనీ, చినకొల్లివలస, తదితర ప్రాంతాల నుంచి నిర్వాసితులు వచ్చి వినతులను ఇచ్చారు. వీటిని సంబంధిత అధికారులకు పరిశీలన నిమిత్తం అందజేశారు.

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- పి.వి.రమణకుమార్, చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...


చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- బి.రామారావు, నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- వాడపర్తి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటిది?

ꓤOOᗡ

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ

పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!



దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.

జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.







విదేశం... విశేషం!



■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.

■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.


మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- సీప పద్మనాభరావు, విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

రైతులకు రాయితీలు.. చెత్త దుకాణాలకు యంత్రాలు



వరి నూర్పుడి యంత్రం చివరకు ఇలా...

పక్కదారి పడుతున్న రాయితీ సొమ్ము
వరి నూర్పుడి యంత్రాలను అమ్మేస్తున్న వైనం
ఏడాదికే పనిచేయడం లేదంటున్న అన్నదాతలు
రూ.11.18 కోట్లు ప్రజాధనం వృథా



గరుడఖండి వద్ద నిరుపయోగంగా ఇలా...

కాశీబుగ్గ, న్యూస్‌టుడే

జిల్లాలోని రైతులకు వ్యవసాయశాఖ ద్వారా ప్రభుత్వం మంజూరుచేస్తున్న రాయితీలు సద్వినియోగం అయ్యే పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. అందుకు ఈ వరి నూర్పుడి యంత్రాలే నిదర్శనం. గత మూడేళ్లలో వరినూర్పుడి యంత్రాల కోసం రూ.11.18కోట్ల రాయితీ రూపంలో ప్రభుత్వం మంజూరుచేయగా, ఆ యంత్రాలు ప్రస్తుతం చెత్త సామాన్ల దుకాణాలకు చేరే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి యంత్రాలు కొని వాటిని రైతులకు రాయితీపై అందజేస్తున్నా, ఆ యంత్రాలు చెత్త సామాన్ల దుకాణాలకు ఎందుకు చేరుతున్నాయనేది అంతుచిక్కడం లేదు.

జిల్లాలో గత మూడేళ్లలో 1,404 వరినూర్పిడి యంత్రాలను రాష్ట్రప్రభుత్వం రైతులకు రాయితీపై మంజూరుచేసింది. 2014-2015లో 55 యంత్రాలకు గాను రూ.40.17 లక్షలు, 2015-2016లో 357 యంత్రాలకు గాను రూ.2.85 కోట్లు, 2016-2017లో 992 యంత్రాలకు రూ.7.92కోట్లు రాయితీ మంజూరుచేశారు. కంపెనీ బట్టి రూ.1.70లక్షలు నుంచి రూ.1.75లక్షలు వరకు రాయితీలు అందుకొని ఒక్కో వరి నూర్పుడి యంత్రం కొనుగోలు చేశారు. అందులో ఒక్కో దానికి రూ.75వేలు చొప్పున వ్యవసాయశాఖ ద్వారా లబ్ధిదారుడికి రాయితీ సొమ్ము మంజూరుచేశారు. ఈ రాయితీ మొత్తాన్ని సంబంధిత యంత్రం కంపెనీకి చెందిన ఖాతాలో జమ చేశారు.



పలాస మండలంలోని లక్ష్మీపురంలోని ఈ యంత్రాలు ఎవరివో

ఇదీ.. ప్రభుత్వ లక్ష్యం

రైతులు పండించిన పంటలను వారి పొలాల్లోనే ఈ యంత్రాల ద్వారా నూర్పు చేసుకునే అవకాశముంది. దీనివల్ల కూలీల సమస్య ఉండదు. తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో నూర్పు చేసుకోవచ్చు. మరోవైపు సంబంధిత రైతు ఆ యంత్రం ద్వారా ఎకరాల వరి చేనును నూర్చేందుకు గాను రూ.800ల నుంచి 1,200లు వరకు అద్దె వసూలుచేసుకొని అదనపు ఆదాయం కూడా పొందవచ్చు.

చెత్త సామాన్ల దుకాణానికి తరలింపు

రైతులకు మేలుచేయాలన్న ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినా దాన్ని రైతులు అర్థం చేసుకోకపోవడంతో రాయితీపై అందుకొన్న వరి నూర్పుడి యంత్రాలు చెత్త సామాన్ల దుకాణానికి తరలిపోతున్నాయి. పలాసలోని చెత్త సామాన్ల దుకాణానికి వారం రోజుల్లో ఐదు యంత్రాలు చేరాయి. మరోవైపు గ్రామాల్లో ఎక్కువశాతం యంత్రాలు ఏడాదికే మూలకుచేరుతున్నాయి. దీంతో యంత్రాలు మంజూరైన ప్రతీ గ్రామంలో అవి నిరుపయోగయోగంగా దర్శనమిస్తున్నాయి. ఇదీ.. వ్యవసాయ శాఖ ద్వారా మంజూరవుతున్న వరి నూర్పు యంత్రాల పరిస్థితి.

మా దృష్టికి రాలేదు

వరి నూర్పుడి యంత్రాలు చెత్త సామాన్ల దుకాణాలకు విక్రయిస్తున్న విషయం మా దృష్టికి రాలేదు. అలాంటిది జరగకూడదు. ఇప్పటికి ఇంకా కొంతమంది రైతులకు రాయితీ మంజూరుచేయలేదు. ఎవరైనా రైతులు యంత్రాలను విక్రయించినట్లు నిర్ధరణ అయితే వారికి ఇచ్చే రాయితీలను వెంటనే నిలిపివేస్తాం. వారి పేర్లను బ్లాక్‌లిస్టులో పెట్టి ఇంకెప్పుడూ రుణాలు అందకుండా చేస్తాం.

జి.రామారావు, జేడీ, వ్యవసాయశాఖ శ్రీకాకుళం

ఇందు 'లోనూ మాయే'!

(మొదటి పేజీ తరువాయి) పరిస్థితి ఏమాత్రం మార్పు రాలేదు.

అమలుపై శ్రద్ధ ఏదీ: కౌలు రైతుల రుణాల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు 2011లో అధీకృత సాగుదారుల చట్టాన్ని తీసుకువచ్చారు. చట్టాన్ని అయితే తీసుకువచ్చారు కానీ దానిని పకడ్బందీగా అమలు చేయడంపై శ్రద్ధ చూపడం లేదు. అటు అధికారులు, ఇటు బ్యాంకర్లకు చిత్తశుద్ధి కొరవడటంతో రుణాల మంజూరులో జాప్యం జరుగుతోంది. చట్టం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఒక్కసారి కూడా లక్ష్యాన్ని చేరుకోలేదంటే రుణాల మంజూరుపై నిర్లక్ష్యం స్పష్టమవుతోంది.

అంకెల గారడీ..: కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో జిల్లా లక్ష్యానికి ఆమడ దూరంలో ఉంది. గ్రామసభల ద్వారా కౌలు రైతులను ఎంపిక చేశారు. వారందరికీ రుణాలు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటి వరకు పది శాతం మందికి కూడా దక్కలేదు. జిల్లాలో కౌలురైతుల నమోదు నుంచి రుణాల మంజూరు వరకు చూస్తే అంతా అంకెల గారడీలా కనిపిస్తోంది. కౌలురైతుల ఎంపిక చేసేందుకు సీసీఎల్‌ఏ గరిష్ఠంగా 19,616 మందిని నిర్ణయించింది. కానీ, అంతమందిని ఎంపిక చేయలేదు. ఎంపికైన వారిలోనూ కేవలం 478 మందికి రూ.93.21లక్షల రుణాలు మంజూరు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. సీసీఎల్ఏ(భూపరిపాలన ముఖ్య కార్యదర్శి విభాగం) గణాంకాల ప్రకారం మాత్రం 436 మంది కౌలు రైతులకు రూ.1.13 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇచ్చిన కొద్ది మందికి సైతం ఎంత ఇచ్చారో స్పష్టత లేకపోవడం గమనార్హం.

కొన్ని మండలాల్లో ఉన్న కౌలు రైతులు....
వారిలో రుణాలు పొందిన వారి వివరాలు

మండలం	కౌలు రైతులు	రుణాలు పొందిన వారు
సోంపేట	723	90
కవిటి	361	20
కంచిలి	437	140
ఇచ్ఛాపురం	179	40
పలాస	681	40
నందిగాం	240	51
పాతపట్నం	565	03
కోటబొమ్మాళి	826	06
జలుమూరు	388	03
శ్రీకాకుళం	550	05
రాజాం	638	36
సీతంపేట	449	30
బూర్జ	300	04
ఎల్. ఎన్. పేట	150	15

ఇదీ పరిస్థితి..

జిల్లాలో 38 మండలాలున్నాయి. 24 మండలాల పరిధిలో ఒక్క రైతుకు కూడా రుణం మంజూరు చేయలేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో కౌలు రైతులకు ఇబ్బందులు తప్పటం లేదు.

బ్యాంకుల వారీగా లక్ష్యాలు

కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకుల వారీగా లక్ష్యాలు నిర్దేశించాం. మండల స్థాయిలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించి ఒక్కో బ్యాంకుకు తొలివిడతలో 10 నుంచి 15 మంది వరకు రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. గతంలో మండల సమావేశాలకు వ్యవసాయాధికారులు హాజరయ్యేవారు కాదు. కలెక్టర్ ఆదేశాలతో ప్రస్తుతం సమావేశాలకు హాజరవుతున్నందున అనుకున్న లక్ష్యాలు నెరవేరే అవకాశం ఉంది. జాయింట్ లయిబులిటీ గ్రూప్‌లను ఏర్పాటు చేసి రుణాలను మంజూరు చేస్తాం.

- పి.వెంకటేశ్వరరావు, ఎల్‌డీఎం

చేపల ఉత్పత్తి పెంచడమే ధ్యేయం



మత్స్యకారులకు సూచనలు ఇస్తున్న ఏడీ, జేడీ

ఎల్‌ఎన్‌పేట, న్యూస్‌టుడే: చేపల ఉత్పత్తులు పెంచడమే ధ్యేయంగా మత్స్యశాఖ కృషి చేస్తోందని ఆ శాఖ విజయవాడ కమిషనర్ కార్యాలయం సహాయ సంచాలకుడు గోపిరెడ్డి అన్నారు. శనివారం ఎల్‌ఎన్‌పేట, పెద్దకొల్లివలస గ్రామాల్లోని చేపపిల్లల ఉత్పత్తి కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రి నుంచి చిన్న చేపపిల్లలను తీసుకువచ్చి ఉత్పత్తి కేంద్రాల్లో 60 రోజుల వరకు పెంచి అనంతరం మత్స్యకారులకు ఉచితంగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు కేంద్రాల్లో మూడు రోజుల వయస్సు కలిగిన కోటి చేప పిల్లలను విడిచిపెట్టినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం అవి 30ఎం.ఎం పొడవు కలిగి ఉన్నాయని, మరో 40 రోజుల్లో 80 ఎంఎం పొడువు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం సంయుక్త సంచాలకుడు వీవీ కృష్ణమూర్తి, ఏడీలు పి.శ్రీనివాసరావు, నిర్మళకుమారి, డబ్బీరు గోపీకృష్ణ, వెంకటబాబు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 92; డ్రెస్డ్: 139; స్కిన్‌లెస్: 159; వెన్‌కాబ్: లైవ్: 93; డ్రెస్డ్: 130; స్కిన్‌లెస్: 153, సుగుణ: లైవ్ 90; డ్రెస్డ్: 131; స్కిన్‌లెస్: 153.

ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తప్పనిసరి

జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారిపై ప్రధాన కూడళ్ల వద్ద బ్లింకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రహదారి భద్రత జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన చోట రహదారులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. రహదారులు, భవనాల శాఖ, పంచాయతీ రహదారుల్లో ఇరుకుగా ఉన్న కల్వర్టుల వద్ద ప్రమాదాలు జరగకుండా వాటిని వెడల్పు చేయాలని తెలిపారు. జాతీయ రహదారిలోని మడపాం టోల్‌గేట్ వద్ద లైట్లు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని పోలీసులు వివరించగా వెంటనే హైమాస్ట్ దీపాలు వేయాలని టోల్‌గేట్ యజమాలనులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ రహదారి భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, జాతీయ రహదారిపై రాంగ్ పార్కింగ్, రాంగ్ రూట్‌లో వాహనాలు రావడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. కాల్ అంబులెన్స్ సేవలను కూడా వినియోగిస్తున్నామన్నారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఎక్కడైనా ప్రమాదం జరిగితే యాప్ ఆన్‌చేస్తే సమీపంలోని ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, అంబులెన్స్ తదితర వివరాలు ఉంటాయని, వ్యక్తి ప్రాణాలు కాపాడటానికి వీలుపడుతుందన్నారు. ఈ సమావేశంలో రవాణా శాఖ ఉప కమిషనర్ సి.హెచ్.శ్రీదేవి, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ వి.రామచంద్ర, పంచాయతీరాజ్ ఎస్‌ఈ ఎ.మోహనమురళి, డీఎస్పీ కె.భార్గవరావునాయుడు, రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ పి.జగన్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వర దర్శనం

ఆదివారం వేకువజామున 5 గంటలకు సుప్రభాత సేవ, ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సర్వదర్శనం, ఆ సమయంలో శివపంచాయతన ఉన్న సూర్యనారాయణమూర్తికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్నభోగం, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కవాటబంధనం, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వదర్శనం, సాయంత్రం 5.30 గంటలకు నీరాజనం, సాయంత్రం 6 గంటల నుంచి విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం, క్షీరాన్నభోగం, మంత్రపుష్పం రాత్రి 8 గంటలకు పవళింపుసేవ. -

న్యూస్‌టుడే(శ్రీముఖలింగం), జలుమూరు

విద్యార్థి దశ నుంచే సామాజిక సేవ అలవర్చుకోవాలి

ఐటీడీఏ పీవో శివశంకర్

రాజాం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సమాజిక స్పృహ అలవర్చుకోవాలని ఐటీడీఏ పీవో శివశంకర్ అన్నారు. రాజాం నగరపంచాయతీ పరిధిలోని సారథి జిల్లా పరిషత్తు బాలికోతన్న పాఠశాలలో విద్యార్థినిలతో జూనియర్ రెడ్‌క్రాస్ క్లబ్ ఏర్పాటు చేయించారు. దీన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించలన్నారు. పాఠశాలకు వసతి సమస్య పై 'ఈనాడు' లో కథనం ప్రచురితం కావడంతో వెంటనే సమీపంలోని వసతి గృహాన్ని పాఠశాలకు ఇచ్చామన్నారు. ఈసందర్భంగా ఆయన మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఇందులో రెడ్‌క్రాస్ సంస్థ రాజాం శాఖ అధ్యక్షుడు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, హెచ్ఎం అప్పలరాజు, పెంకి చైతన్యకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పిల్లలతో జూనియర్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీవో శివశంకర్

అప్పటికి నా వయస్సు ఇరవయ్యే

చేస్తున్న ఉద్యోగాలు ఒక వైపు
చేరాలనుకున్న ఐఏఎస్ లక్ష్యం ఇంకో వైపు
ఇరవై ఏళ్లకే ఇంజినీరింగ్ పూర్తిచేసి
సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా చేస్తున్నా....
విదేశాల్లో ఉత్తమ చదువులకు అవకాశాలు వచ్చినా
ఐపీఎస్‌గా విధులు నిర్వర్తిస్తున్నా
దాదాపు ఏడేళ్లపాటు...
పగలూ...రాత్రి ఒకే తపన...
అన్నింటికీ మించి ప్రతి దశలోనూ...
ప్రతి మలుపులోనూ
నాన్న సూచనలు...సలహాలు...ఉద్బోధ
చివరికి కృషి ఎలా ఫలించింది....
చక్రధరబాబు... ఐఏఎస్ ఎలా సాధించారో...
ఆయన మాటల్లోనే చదవండి మరి.



- ఇంజినీరింగ్ పూర్తిచేసి కసిగా చదివా... సాధించా
- నాకెన్ని ఉద్యోగాలు వచ్చినా నాన్నకు సంతృప్తి లేదు
- నేను ఐఏఎస్ కావాలన్నది ఆయన కల
- నా సాహసానికి 'ప్రెసిడెంట్ పోలీస్ మెడల్' వచ్చినా... తీసుకోలేకపోయా
- 'ఈనాడు'తో అంతరంగం ఆవిష్కరించిన సంయుక్త కలెక్టర్ చక్రధరబాబు



- **పేరు :** కాండ్రేగుల వెంకట నరేశ్ చక్రధరబాబు
- **భార్య :** కిరణ్మయి. ఎమ్మెస్సీ జెనిటిక్స్ (వెల్లూరు విట్‌లో)
- **సంతానం :** వెంకట భార్గవ అభిరామ్(3), వెంకట దేవ్ అనిరుధ్ (1)
- **పుట్టిన తేదీ :** 1983, ఆగస్టు 18.
- **స్వస్థలం :** అనకాపల్లి, విశాఖ జిల్లా
- **తల్లిదండ్రులు :** భాస్కరరావు, రామకుమారి
- **కుటుంబం :** ఇంటికి పెద్దకొడుకు, చెల్లి విశాఖలోని పోర్టు ట్రస్టు ఆస్పత్రిలో వైద్యురాలు.
- **వివాహం :** 2013, మే 25
- **విద్యాభ్యాసం :** అనకాపల్లిలో ఆరోతరగతి వరకు, విశాఖలో పది వరకు.. ఇంటర్మీడియేట్ కూడా అక్కడే.. హైదరాబాదు జేఎన్‌టీయూలో కంప్యూటర్ సైన్సులో ఇంజినీరింగు.
- **ఉద్యోగాలు :** 2004 నుంచి 05 వరకు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీరు, 2005 నుంచి 2007 వరకు విశాఖ స్టీల్ ప్లాంటులో ఐటీ జూనియర్ మేనేజర్.
- **సివిల్స్‌కు ఎంపిక :** మొదటి ప్రయత్నంలోనే 2007లో సివిల్స్‌కు ఎంపిక. అస్సాం కేడరులో ఐపీఎస్. రెండో ప్రయత్నంలో 2010లో ఐఏఎస్.

నా గురించి కొంత

- ఇష్టమైన ఆహారం: హైదరాబాదు బిరియానీ ఇష్టం. చిన్నప్పటి నుంచీ చిక్కుడు కాయ కూర, పప్పుచారు మరీమరీ ఇష్టం. మా ఇద్దరికి ఇష్టమైన ఆహారం మాత్రం పీతల కూర.
- ఇష్టమైన సినిమా: మాయాబజారు
- పాతతరం అభిమాన నటుడు: ఎస్వీ రంగారావు
- పాతతరం అభిమాన కథానాయికలు: జమున, సావిత్రి
- అభిమాన నటుడు: కమలహాసన్. ఈతరం కథానాయకుడు, కథా నాయికల్లో... రామచరణ్, కాజల్ అగర్వాల్.
- నచ్చిన ప్రదేశం: షెషెల్స్ ఐలాండ్. ఆఫ్రికాలోని మడగాస్కర్ దగ్గర ఉంది. ప్రపంచంలోనే అత్యంత సుందరమైన ప్రదేశం. పెళ్లాయ్యాక వెళ్లిన తొలి పర్యటక ప్రదేశంగా కూడా ఓ తీయని జ్ఞాపకం. 'నిన్నేపెళ్లాడతా' సినిమా కూడా అక్కడ చిత్రీకరించారు. ఆ సినిమా చూసినప్పుడల్లా ఆ ప్రదేశాన్ని చూడాలనిపించేది. యునెస్కో రక్షణ ప్రాంతం అది. అక్కడుంటే స్వర్గంలో ఉన్నట్లు అనిపిస్తుంది.
- మీలో మీకు నచ్చనిది: విపరీతమైన కోపం. ఎవరైనా మోసం చేసినా.. అబద్ధం ఆడినా కోపాన్ని అణచుకోలేకపోవడం. అందరూ నాలాగే కచ్చితంగా ఉండాలని అనుకోవడం కూడా.
- మీలో మీకు నచ్చినది: ఏదైనా విషయాన్ని పట్టుకుంటే సహనంగా, ఓపిగ్గా ఉండటం. సాధించేవరకు విడిచిపెట్టకూడదనే పట్టుదల. 2004లో డిగ్రీ పాసైనా 2011లో ఐఏఎస్ అయ్యే వరకు అదే పట్టుదలతో కొనసాగడం.















కుటుంబ సభ్యులతో జేసీ

ఈనాడు – శ్రీకాకుళం

నేను ఐఏఎస్‌కు ఎంపిక కావాలనేది నాన్న కోరిక. ఆయన అప్పట్లోనే ఎం.ఎ.. సోషియాలజీలో బంగారు పతకాన్ని సాధించారు. ఐఏఎస్ కావాలనుకున్నారు. ఇంటర్వ్యూ వరకు వెళ్లినా కాలేకపోయారు. నన్ను ఐఏఎస్ చేయాలని గట్టి పట్టుదలగా ఉండేవారు. బాగా ప్రోత్సహించేవారు. నాన్న అంతటి వారే కాలేదంటే..నేనసలు కాలేనని అనిపించింది. ఐఏఎస్ తప్ప ఏదైనా చేస్తానని చెప్పా. ఇంజినీరింగు రెండో ఏడాది చదువుతుండగానే.. అమెరికాలో ఎంఎస్ చేయడం కోసం గ్రాడ్యుయేట్ రిఫర్డ్ ఎగ్జామ్ (జీఆర్ఈ) రాశా. 2400కు 2200 మార్కులు తెచ్చుకున్నా. ఆక్స్‌ఫర్డ్‌తో సహా అన్ని ప్రముఖ వర్సిటీల్లోనూ చేరేందుకు అర్హత సాధించా. మూడో ఏడాది క్యాట్ రాశా. 98.6శాతం సాధించా. నాలుగోఏడాది గేట్ రాసి 98.2మార్కులు తెచ్చుకున్నా. అన్నింటిలోనూ అడ్మిషన్లు వచ్చాయి. ఎందులో చేరాలనేది నిర్ణయించుకోలేకపోయా. ఎంబీఏలో చేరుదామనుకున్నా. ఖాళీగా ఉండకూడదని కంప్యూటర్ ఇంజినీరుగా క్యాంపస్ ఎంపికలో వస్తే.. ఉద్యోగంలో చేరా. నాన్న మాత్రం విడిచిపెట్టలేదు. క్యాట్‌కు ఎలా ప్రిపేర్ అవుతున్నావో.. అందులో సగం సమయం చదివితే చాలు.. ఎంబీఏలో మళ్లీ రెండేళ్లు చదవాలి. ఎంబీఏ చేస్తే కింది స్థాయి మేనేజ్‌మెంటులో చేరాలి. అదే ఐఏఎస్ చేస్తే.. ఉద్యోగంలో చేరిన మరుసటి రోజు నుంచే మధ్యస్థాయి మేనేజ్‌మెంటులోనే విధులు నిర్వహించే వీలుంటుంది. నేరుగా డివిజన్ స్థాయిలో సబ్-కలెక్టర్‌గా చేరతావు. అంటూ.. పోల్చి చెబుతూ అన్ని పరీక్షలు రాశావు కదా.. ఒక్కసారి సివిల్స్ రాయి.. అంటూ ప్రోత్సహించేవారు.

ఆ నవ్వే... ఆమెకిష్టం..

చిన్నప్పటి నుంచీ నాకు అస్సలు నవ్వడం అలవాటు లేదు. కాస్త నవ్వరా బాబూ.. అంటూ మా అమ్మ అంటూ ఉండేది. పెళ్లి తరువాత...ముఖంపై కాస్త నవ్వు పులుముకుని మాట్లాడాలంటూ కిరణ్మయి శిక్షణ ఇస్తూ వచ్చింది. నవ్వుతూ మాట్లాడటం అనేది క్రమంగా అలవాటైంది. ఆ నవ్వు.. నాకోసం కాదు.. నీతో మాట్లాడేవారందరికీ పంచాలి అంటూ వేధిస్తుంటుంది. అలా నవ్వడం మొదలెట్టా.

ఇరవైయ్యేళ్లకే ఇంజినీరింగు..

చిన్నప్పటి నుంచీ స్కూల్ ఫస్ట్ అని.. ఒకేడాది తప్పించారు. ఎనిమిదో తరగతినుంచి ఒకేసారి పదో తరగతిలో చేర్పించారు. పదో తరగతిలో 545 మార్కులతో జిల్లాలోనే ముందున్నా. ఇంజినీరింగులో కూడా వర్సిటీలో 86.2శాతం మార్కులతో టాపర్‌గా నిలిచా. ఇంజినీరింగు 2004లోనే అయిపోయింది. అప్పుడు నా వయస్సు ఇరవయ్యే.

ఇప్పటికీ విద్యార్థినే..

ఇంకా చదువుతున్నా. దూరవిద్యలో మాస్టర్స్ చేస్తున్నా. ఇటీవలే మాస్టర్స్ ఇన్ పబ్లిక్ పాలసీలో ఎం.ఎ చేశా. తరవాత తెలుగులో కూడా ఎంఏ పూర్తి చేశా. తెలుగుపై ఉండే ఆసక్తి కొద్దీ ఆ కోర్సు చేశా. ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఇండియా యూనివర్సిటీలో ఎల్.ఎల్.ఎంతో సమానమైన మాస్టర్స్ ఇన్ బిజినెస్ లా (ఎం.బి.ఎల్)స్ చేస్తున్నా. మొదటిఏడాది పరీక్షలు అయ్యాయి. రెండో ఏడాది పరీక్షలకు చదువుతున్నా.

అవి ఉద్విఘ్న క్షణాలే..

పదో తరగతి పరీక్షల సమయంలో జ్వరం. అలాగే పరీక్షలు రాశా. ఫలితాలు ఎలా ఉంటాయో అని ఆందోళన. జిల్లా ఫస్ట్ వచ్చింది. నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్పు కింద రూ.750లు ఇచ్చారు. అది నా తొలి సంపాదన. జీన్ ఫాంట్, టీ షర్టు కొనుక్కున్నా. మిగిలిన డబ్బులు అమ్మకిచ్చా. అది ఎప్పటికీ మరిచిపోలేని అనుభూతి. నాకంటూ.. రెండోసారి సివిల్స్ రాసిన తరువాత ఫలితాలు వచ్చే రోజు అసోంలో క్రైం కాన్ఫరెన్సు అవుతోంది. డీజీపీ నుంచి పెద్దపెద్ద అధికారులంతా ఆ సమావేశంలో ఉన్నారు. ఆ సమయంలోనే ఢిల్లీ నుంచి మిత్రుడు ఫోన్ చేసి 12వ ర్యాంకు వచ్చిందని అని చెప్పాడు. మా నాన్న ఫోన్ చేసి.. కంట్లోనుంచి నీళ్లొచ్చేస్తున్నాయి.. నిన్ను చూడాలి.. వెంటనే రారా.. అన్నారు.

నేను నూజివీడులో సబ్-కలెక్టర్‌గా ఉన్నప్పుడు తను హైదరాబాదు కాన్పునకు వెళ్లింది. ఆకస్మికంగా రమ్మని అక్కడినుంచి పిలుపు. విధుల్లో బిజీగా ఉన్నా....వెళ్లిరా అని కలెక్టర్ వెన్ను తట్టారు. సరిగ్గా నేను వెళ్లిన అరగంటకు కాన్పు అయింది. బాబు పుట్టాడు అని చెప్పారు. సాధారణ కాన్పు.. వైద్యులు ఇచ్చిన తేదీ కంటే నెల ముందే కాన్పు అయింది. అనూహ్యంగా చోటు చేసుకున్న ఈ ఘటన ఆనందోత్సాహాలు నింపింది.

ఐపీఎస్‌గా చేస్తూ ఐఏఎస్..

తొలిసారి సివిల్స్‌లో 117వ ర్యాంకు వచ్చింది. ఐపీఎస్ అస్సాం కేడరులో చేరా. రెండు మార్కులతోనే ఐఏఎస్ మిస్. 2010లో రెండో ప్రయత్నంలో మళ్లీ ఎంపికయ్యా. ఈసారి 12వ ర్యాంకు. ఏపీలో టాపర్. అప్పట్లో ఆంధ్రాకు ఒక్కటే ఐఏఎస్ కేటాయిస్తే.. ఆ ఒక్క స్థానానికి నా ఎంపిక సులభమైంది. ఐపీఎస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. ఐఏఎస్‌కు ఎంపికయ్యా. తొలి నుంచి కూడా ఎక్కడా కోచింగుతీసుకోలేదు. అక్కడికి ఇక్కడికి రెండు గంటల సమయం వ్యత్యాసం. మనకు తెల్లారి ఎనిమిది అయితే.. అక్కడ తెల్లారి నాలుగు గంటలకే సూర్యోదయం. భారతీయ కాలమానం అమల్లో ఉంటుంది. ఆరు గంటలకే లేచేవాడిని. 11 వరకు ఖాళీ. 11 వరకు కార్యాలయాలు తెరవరు. సాయంత్రం మళ్లీ 4.30-5 కల్లా చీకటి పడిపోతుంది. రాత్రి 11 వరకు నిద్ర పట్టేది కాదు. రోజూ రెండు గంటల సమయం కలిసొచ్చేది. ఆ సమయాన్నంతటినీ చదువుకోడానికి వినియోగించుకునేవాడిని. ఐపీఎస్ అధికారిగా ఉద్యోగం చేస్తున్నప్పటికీ.. ఈ సమయం అంతా రెండోప్రయత్నంలో బాగా కలిసొచ్చింది.

ఉగ్రవాదులతో పోరులో..

అసోంలో ఐపీఎస్‌గా బాధ్యతలు నిర్వహించింది మూడేళ్లే. ఈ వ్యవధిలోనే ప్రెసిడెంట్ మెడల్‌కు నామినేట్ అయ్యా. అసోంలోని సొనారీ డివిజన్‌లో సొరైపుంగ్ ఊరి సర్పంచిని ఉగ్రవాదులు తీసుకెళ్లిపోయారు. వారున్న ప్రదేశాన్ని సమీపించే సరికి స్థావరం నుంచి కాల్పులు ఎదురయ్యాయి. మా దగ్గర బుల్లెట్లన్నీ అయిపోయాయి. నా దగ్గర ర్యాకెట్టు లాంఛరు ఉంది. చివరిగా దాన్ని ప్రయోగించాం. సాహసోపేత దాడితో ప్రెసిడెంటు పోలీసు మెడల్ లభించింది. రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకునే సమయానికి ఐపీఎస్ వదిలేశా. ఐఏఎస్ శిక్షణలో ఉన్నా. అవార్డు అందుకోవాలంటే డ్రెస్‌కోడ్ మేరకు యూనిఫాంలో వెళ్లాలి. అప్పటికే యూనిఫాం వదిలేశా. అందుకో తీసుకోలేకపోయా. కాకపోతే.. మెడల్, పత్రం.. రెండూ పోస్టులో వస్తే తీసుకుని దాచిపెట్టుకున్నా.

ఆదిత్య దర్శనం: ● అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామికి ఆదివారం వేకువ జామున 5 గంటలకు సుప్రభాత సేవ, అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్య పూజలు. ● 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం. ● 7.30 నుంచి 11.30 గంటల వరకు ఆర్జిత సేవలు. ● 8 నుంచి ఒంటి గంట వరకు సూర్యనమస్కార సేవ. ● స్వామి క్షేత్ర పాలకులైన శ్రీభువనేశ్వరి సహిత రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, క్షీరాభిషేకం. ● మధ్యాహ్నం 12 గంటల నుంచి నిత్యాన్నదానం. ● ఒంటి గంట నుంచి స్వామికి మహారాజభోగం. ● మధ్యాహ్నం రెండు గంటల నుంచి 3.30 గంటల వరకు స్వామివారి పవళింపు సేవ. ● సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, నీరాజనం, మహా హారతి. ● రాత్రి 8 గంటలకు స్వామికి పవళింపు సేవ. –న్యూస్‌టుడే, అరసవల్లి